జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 27 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 203 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:21 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృథా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## నాటో చీఫ్ వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తం

- నాటో లాంటి కీలక సంస్థల బాధ్యతగా వ్యవహరించాలి
- నిరాధార, ఊహాజనిత వ్యాఖ్యలు ఆమోదనీయం కాదు
- నాటో చీఫ్ వ్యాఖ్యలకు భారత విదేశాంగ శాఖ కౌంటర్

న్యూఢిల్లీ,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి): నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె వ్యాఖ్యలకు భారత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. ఉక్రెయిన్‌తో యుద్ధం

మిగతా1 2లో..

## స్పీకర్‌తో ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ

హైదరాబాద్,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో బీఆర్ఎస్ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్‌లు శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు కూడా

మిగతా 2లో..

# మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

## ఫార్మా ఉత్పత్తులపై వందశాతం టాక్స్

## భారతీయ ఔషధ పరిశ్రమలు లక్ష్యంగా సుంకాలు

వాషింగ్టన్,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. బ్రాండెడ్, పేటెంట్ ఉన్న ఔషధ ఉత్పత్తుల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అమెరికాలో ప్లాంట్‌లను నిర్మిస్తున్న విదేశీ ఔషధ తయారీ సంస్థలకు ఈ సుంకాలు వర్తించవని పేర్కొన్నారు. అదేవిధంగా అప్‌హోస్టర్డ్ ఫర్నిచర్‌పై

మిగతా 2లో..



### ట్రంప్‌తో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భేటీ

వాషింగ్టన్, సెప్టెంబర్26(ప్రజాజ్యోతి): రత్- పాక్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు చేస్తున్న వేళ మరో కీలక పరిణామం జరిగింది. వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో ట్రంప్ భేటీ అయ్యారు. వీరి వెంట పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఉన్నారు. అయితే ఈ భేటీకి మీడియాను అనుమతించలేదు.

మిగతా 2లో..

### భారత్, అమెరికా వాణిజ్య చర్చలు

పీయూష్ గోయల్ నేతృత్వంలో బృందం వెల్లడి

న్యూఢిల్లీ,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి): భారత్, అమెరికాలకు మేలు చేసేలా, సాధ్యమైనంత త్వరగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు- కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడించింది. వాణిజ్య సమస్యలపై చర్చల కోసం అమెరికాకు వెళ్లిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ఈ మేరకు చర్యలు

మిగతా 2లో..

# రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

- బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జిఓ జారీ
- కమిటీ సిఫారసులను ఆమోదించిన ప్రభుత్వం
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు
- నేడు ఉన్నతాధికారులతో ఎన్నికల సంఘం భేటీ!




తెలంగాణలో పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జి.ఓ నెం.9ను శుక్రవారం విడుదల చేసింది. ఈ రిజర్వేషన్ల ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. శనివారం ఉదయం ముఖ్య కార్యదర్శి, డీజీపీ, ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్, భద్రతా ఏర్పాట్లపై చర్చించనున్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బుసాని వెంకటేశ్వరరావు కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది.

హైదరాబాద్,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే ఆధారంగా 42% రిజర్వేషన్లు నిర్ణయించబడ్డాయి. ఆర్టికల్స్ 40, 243%ఐ, 243%తో పాటు డైరెక్టివ్ ప్రిన్సిపిల్స్ ప్రకారం ఈ రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే అసెంబ్లీలో ఈ బిల్లుకు ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం అమలులోకి రాబోయే

మిగతా 2లో..

భారీ వర్షం కారణంగా మూసారాంబాగ్ బ్రిడ్జి పై నుంచి మూసీ వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో మూసారాంబాగ్ బ్రిడ్జిపైకి వాహనాలు రాకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. భారీ వర్షాలకు ఉస్మాన్ సాగర్ నిండిపోవడంతో పైనుంచి నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేయడంతో అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు బ్రిడ్జిపై బారికేడ్లను ఏర్పాటు చేసి వాహనాలను పూర్తిగా నిలిపివేశారు. దిల్‌సుఖ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త వంతెన వైపు దారి మళ్లించారు.

# కుండపోత వర్షం



- తడిసి ముద్దయిన నగరం
- ఇబ్బందులు పడ్డ నగరవాసులు
- హైదరాబాద్‌లో వర్షానికి మూసీకి వరద
- మూసారాంబాగ్ వద్ద రాకపోకలు నిషేధం
- మంచిరేవుల వద్ద నిలిచిపోయిన రాకపోకలు
- పటాన్‌చెరు వద్ద హైవేపై నిలిచిన ట్రాఫిక్
- కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్
- పలు విమానాల దారి మళ్లింపు
- భారీ వర్షాలపై సిఎం రేవంత్ సమీక్ష
- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశం

హైదరాబాద్,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. శుక్రవారం కూడా భారీ వర్షం కురుస్తుండటంతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు విభాగం అప్రమత్తమైంది. ట్రాఫిక్ సమస్యలు, ప్రజల భద్రతా దృష్ట్యా వివిధ కంపెనీలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని సూచించింది. పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాలని కోరింది. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. మరోవైపు హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో పలుచోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఛత్రినాక, తార్నాక, హబ్సిగూడ, నాచారం, కూకట్‌పల్లి, జేఎన్టీయూ, నిజాంపేట్, ప్రగతి నగర్, ఆల్విన్ కాలనీ, చార్మినార్, యాకత్‌పురా, ఓయూ క్యాంపస్, హైదర్‌నగర్, బాచుపల్లి, వివేకానంద నగర్, చార్మినార్, చాంద్రయణగుట్ట, బహదూర్‌పురా, లాలాపేట్, మల్లాపూర్, ఉప్పుగూడ, బార్కస్, బషీర్ బాగ్, అబిడ్స్, కోఠి సహా పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. మియాపూర్ మంజీరా పైపులైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మైహోం మంగళ మార్గంలో రైల్వే అండర్ పాస్‌లోకి వరదనీరు చేరింది. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మియాపూర్ మంజీరా పైపు లైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మై హోం మంగళ మార్గంలో రైల్వే అండర్‌పాస్‌ను పరిశీలించారు. ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో గురువారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి 65వ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్ వద్ద నుంచి రుద్రారం వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సంగారెడ్డి నుంచి ఇస్నాపూర్ వరకు రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వరద నీటిలో

మిగతా 2లో..

## నూతన డీజీపీగా శివధర్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి): తెలంగాణ నూతన డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా ఉన్నారు శివధర్ రెడ్డి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ఇంటలిజెన్స్ చీఫ్‌గా పనిచేస్తున్నారు. శివధర్ రెడ్డిని నియమిస్తూ ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏఎస్పీగా పలు జిల్లాల్లో పనిచేశారు. 2014-16 మధ్య తెలంగాణ రాష్ట్రానికి మొదటి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు

మిగతా 2లో..



## బీహార్‌లో ఎన్నికల తాయిలం

ఒక్కో మహిళ ఖాతాలో 10వేలు

మహిళా రోజ్‌గార్‌కు ప్రధాని మోడీ ప్రారంభం

న్యూఢిల్లీ/పాట్నా, సెప్టెంబర్26(ప్రజాజ్యోతి): అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ. 10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'

మిగతా 12లో..

## గాంధీజయంతి రోజే.. దసరా

మందు షాపులు బంద్ అంటూ బోర్డులు

హైదరాబాద్, సెప్టెంబర్26(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద పండుగ దసరా.. ఈ పర్వదినాన రెండు రాష్ట్రాలప్రజలు ఫుల్ జోష్‌లో ఉంటారు. బంధుమిత్రులందరినీ తమ ఇళ్లకు ఆహ్వానించి సంతోషంగా దసరాను జరుపుకుంటారు. దసరా రోజున ముక్కా, సుక్కతో ఫుల్ ఖుషీ అవుతారు. అయితే, ఈసారి మాత్రం ఆ పరిస్థితి కనిపించేలా

మిగతా 12లో..

# కోల్ ఇండియా కార్మికులకు లక్ష

- కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్
- ప్రీమియం లేకుండా బీమా కవరేజ్
- ఎక్స్-గ్రేషియా రూ. 25 లక్షలకు పెంపు
- కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

12లో



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..

- బిఆర్ఎస్ అభ్యర్థిగా గోపీనాథ్ సతీమణి
- జూబ్లీహిల్స్‌పై కేసీఆర్ సమాలోచనలు
- సీనియర్ నేతలతో పరిస్థితులపై సమీక్ష
- చాకలి ఐలమ్మకు కేసీఆర్ నివాళి

హైదరాబాద్,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని భారత రాష్ట్ర సమితి ప్రకటించింది. ఇటీవల మృతిచెందిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. దీంతో అభ్యర్థి పేరును పార్టీ వెల్లడించింది.అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న

మిగతా 12లో..


# సంపాదకీయం

## రాజకీయ విలువలు లేని నేతలు !

రాజకీయమంటే పదవులు కావాలి. పదవి, హోదా ఉంటేనే ప్రజల గురించి మాట్లాడుతారు. ఎపిలో వైకాపానేత జగన్‌కు ఇది బాగా సరిపోతుంది. విపక్షనేత హోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండికేశారు. చివరకు హైకోర్టు గడప తొక్కారు. ఐదేళ్ల సిఎంగా పనిచేసిన వ్యక్తికి నిబంధనలు తెలియకపోవడం, అసెంబ్లీకి రాకపోవడం సిగ్గుచేటు. తనకు విపక్ష పదవి కావాలని దేబురిస్తున్నారు. బయట ఉండి విమర్శలు చేస్తున్నారు. నిజానికి రాజకీయాల్లో రోజురోజుకూ విలువలు పడిపోతున్నాయి. సిద్ధాంతాలు పక్కకు పోయాయి. ఎదుటి పార్టీని ఎలా దిబ్బతీయాలా అన్నదే ఇప్పుడు అన్నిపార్టీల ప్రథమ లక్ష్యంగా మారింది. అధికారంలో ఉంటే అక్రమాలకు పాల్పడడం, ఆస్తులు సంపాదించుకోవడం, ఓడితే ఎదుటి పార్టీని విమర్శించడం అలవాటు చేసుకున్నారు. బిఆర్‌ఎస్, వైకాపాలు ఇదే కోవలో ఉన్నాయి. తమ పాలనలో జరిగిన అవినీతి వ్యవహారాలపై మాత్రం మాట్లాడడంలేదు. ఇకపోతే కొందరు నేతలు అధికారం ఉన్న పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్నారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడ చేరిపోతున్నారు. విపక్ష పార్టీలు కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అధికార పార్టీని విమర్శించడం, ఐదేళ్ల తరవాత అదృష్టం ఉంటే మళ్లీ మనదే అధికారం అన్న ధోరణిలో రాజకీయాలు నెరపుతున్నాయి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి.. పరస్పర విమర్శలతో పబ్బం గడుపుకునే పరిస్థితిలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. అనేక విషయాల్లో జగన్ అధికార టిడిపిపై విమర్శలు చేస్తే సరిపోతుందని ఎదురుదాడికి దిగుతున్నారు. తన హయాంలో జరగిన పాపాలపై జగన్ ఏనాడూ విచారణ కోరుకోవడం లేదు. అందుకే రాజకీయాల్లో విలువలు లేవనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఇకపోతే తెలంగాణలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి, భ్రష్టు పట్టించిన బిఆర్‌ఎస్, ఎపిలో ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దివాళా తీయించిన జగన్ ఇప్పుడు ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల నేతలు తమ తప్పులను, అప్పులను కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడున్న ప్రభుత్వాలపై విరుచుకు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు, సిద్ధాంత భావజాలాన్ని కలిగి ఉ ండడం లేదు. తమ రాజకీయ అవసరాన్ని ప్రజల అవసరంగా చిత్రీకరించి కొందరు పార్టీలు మారుతున్నారు. దీనికి ఎవరూ మినహా యింపు కాదు. అందుకే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. సుప్రీం తీర్పు ఇచ్చి సూచనలు చేశాక, తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని పార్టీమారిన పదిమంది ఎమ్మెల్యేలు బుకాయిస్తున్నారు. ఎంతటి నేతలైనా అధికారపార్టీలో చేరడానికి వెరవడం లేదు. రాజకీయనిబద్దత పక్కకుపెడుతున్నారు. అధికారపార్టీ అయితే తమ పబ్బం గడుపుకోవచ్చు. అందులో చేరడానికి సవాలక్ష కారణాలు చూపాల్సిన అసవరం లేదు. రాజకీయాల్లో విలువలు లేవని, వ్యక్తులకు పార్టీల పట్ల విశ్వాసం కన్నా పదవులపైనే మోహం ఉందనడానికి తాజా రాజకీయాలే ఉ దాహరణ. ఇలా ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇకపోతే మోడీ పనితీరు నచ్చిందని, దేశానికి ఆయనే ఆశాజ్యోతి అని బిజెపి పార్టీలో చేరేముందు కొందరు ప్రవచానాలు వల్లిస్తున్నారు. గతంలో తెలంగానలో పలువురు బిఆర్‌ఎస్‌లో చేరగా దానిని బిఆర్‌ఎస్ గర్వంగా చాటుకుంది. కానీ ఇప్పుడు తమ ఎమ్మెల్యేలు పార్టీని వీడేసరికి గగ్గోలు పెడుతోంది. ఇలా చేయడంలో కేవలం స్వార్థ రాజకీయాలు తప్ప మరోటి కాదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడ పదవులు అనుభవించి, పార్టీ అధినేత అడుగలకు మడుగులొత్తిన వారు అధికారం కోల్పోగానే అధికారంలో ఉన్న పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు. అనేక పదవులు అనుభవించి, రాజకీయం గా ఎదుగుదలకు కారణం అయిన పార్టీని, దాని అధినేతలను తిట్టాల్సినన్ని తిట్లు తిట్టి మరీ పార్టీలు మారుతున్నారు. ఇదంతా రాజకీయంగా తమ అవసరం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. రాజకీయ ఉనికి కోసం అనేక కారణాలు చూపుతున్నారు. అధికారంలో ఉన్నవారు రాజకీయ ఎత్తులు వేస్తూ వీరిని అక్కున చేర్చుకుంటున్నారు. పార్టీ మారదల్చు కుంటే మారాలి. అంతేగానీ వీడుతున్న పార్టీపై విమర్శలు చేస్తే ప్రజలు నమ్మరని నేతలు గుర్తించాలి. రాజకీయ అవసరార్థం ఎప్పుడు ఏదైనా మాట్లాడే అలవాటు మన రాజకీయ నేతలకు ఉంది. చాలామంది ప్రాంతీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు అవకాశం వస్తే ఢిల్లీ గద్దెను ఎక్కాలనే కుతూహలంతో ఉన్నవారు అనేకులు ఉ న్నారు. ఏ పార్టీకి కూడా సిద్ధాంతం లేదన్నది తాజా పరిణామాలను బట్టి గమనిం చాలి. అధికారమే అన్ని పార్టీల సిద్ధాంతం. అధికారం ఉంటేనే నేతలు పార్టీని అంటిపెట్టుకుని ఉంటారు. లేకుంటే అధికారం ఉన్న పార్టీలోకి జంప్ అవుతారు. ఇందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. రాష్ట్రం ఏదైనా, పార్టీ ఏదైనా అధికారం ఉంటే అదే తమ పార్టీ అన్న ధోరణిలో నేతలు ఉన్నారు. ఇది రాజకీయ పార్టీల పతనానికి దారితీస్తోంది. ప్రజల సమస్యలపై పోరాడే అవకాశం లేకుండా చేస్తోంది. రాజకీయనేతలు నిబద్దత కోల్పోతే ఎక్కువ కాలం నేతలుగా మనలేమని గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఓ పదిమంది విపక్ష బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వీరిపై చర్యలు తీసుకోవాలని బిఆర్‌ఎస్ కోర్టుల చుట్టూ తిరుగుతోంది. చివరకు సుప్రీంకోర్టు బాల్‌ను స్పీకర్ కోర్టులో వేసింది. పార్టీ వీడిని వారికి స్పీకర్ నోటీసులు ఇచ్చి, విచారణ చేశారు. తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని అంటున్నారు. ఇక ఎపిలోనూ జగన్‌కు వీరవవిధేయులుగా ఉన్నవారు సైతం పార్టీని వీడుతు న్నారు. అధికారం పోవడంతో అధికార టిడిపి, జనసేనల్లో చేరుతున్నారు. వీరు కూడా సిద్ధాంతాలు, గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రధానంగా తెరమీదకు తీసుకుని వస్తున్నారు. నిజానికి ఫిరాయింపుల చట్టం పకడ్బందీగా లేకపోవడం, దానిని అమలు చేయాలన్న చిత్తశుద్ధి పాలకుల్లో లేకపోవడం వల్ల ఇష్టం వచ్చినట్లుగా పార్టీ ఫిరాయింపులు సాగుతున్నాయి. ఇందుకు అన్ని పార్టీలది ఒకటే సిద్ధాంతం. దీనికి ఎక్కడో ఒకచోట తెరపడాలి. పార్టీ ఫిరాయింపులు, అవకాశవాద రాజకీయాలపై ప్రజలు నిలదీయడం అలవాటు చేసుకోవాలి.

## భారత్, అమెరికా వాణిజ్య చర్చలు

మొదటిపేజీ తరువాయి..



తీసుకుంటున్నట్లు తెలిపింది. అగ్రరాజ్యం సైతం భారత్‌లో తమ వ్యాపార కార్యకలాపాలను మరింత పెంచుకోవాలనే ఆలోచనను వ్యక్తం చేసినట్లు- తెలిపింది. భారత్‌తో టారిఫ్ చర్చలు గొప్పగా జరుగుతున్నాయని అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ తెలిపారు. ఇరుదేశాలు సమష్టిగా ప్రయోజనాలను గుర్తించాయన్నారు. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాల చర్చలు సానుకూల దృక్పథంతో కొనసాగుతున్నా యని.. ఈ చర్చలు ఫలప్రదమై త్వరలోనే ఒప్పందం ఖరారవుతుందనే సంకేతాలు కనిపిస్తున్నట్లు- పేర్కొంది. వాణిజ్య ఒప్పందంలోని వివిధ అంశాలపై భారత ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వంతో నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహించినట్లు- వాణిజ్య శాఖ వెల్లడించింది. మరోవైపు అక్టోబరులో మలేసియా వేదికగా జరగనున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీ, ట్రంప్ హాజరవ్వనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. ఈ సదస్సుకు అనుబంధంగా జరగనున్న మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీలో వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన విషయాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. ఇప్పటికే రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ 50శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. దానిపై ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ ట్రంప్ తాజాగా ఫార్మా ఉత్పత్తులపై టారిఫ్‌లు విధించారు. దీంతో పరిస్థితులు మరింత గందరగోళంగా మారాయి. అమెరికాలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15శాతం భారత్ సరఫరా చేసినవే. డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, జైడస్, సన్‌ఫార్మా, గ్లాండ్ ఫార్మా వంటి సంస్థల మొత్తం ఆదాయంలో 30-50శాతం అమెరికా మార్కెట్ నుంచే లభిస్తున్నట్లు- గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లతో అమెరికా మార్కెట్‌లో ఈ ఔషధాల ధరలు రెట్టింపు కానున్నాయి.

# రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

ఈ రిజర్వేషన్లతో తెలంగాణ దేశంలోనే తొలిసారి బీసీలకు పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రంగా నిలిచింది. ఈ నిర్ణయంతో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం గణనీయంగా పెరగనుంది. రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో బీసీ వర్గాల ప్రాధాన్యం మరింత బలపడనుంది. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న %దీజ% కోటాను 42%కు పెంచే బిల్లులు ఆమోదించారు. ఆగస్టు 31న మరో రెండు బిల్లులు ఆమోదించి, %బాజ, ూ, దీజ%లకు 50% మించి రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్ లో ఉన్నాయి. డెడికేటెడ్ %దీజ% కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42% %దీజ% కోటా నిర్ణయించారు. ఈ కోటాలో మహిళలకు 50% సబ్-కోటా కూడా ఉంటుంది. జిల్లా కలెక్టర్లు రిజర్వేషన్ మ్యాట్రిక్స్‌ను సీల్డ్ కవర్లలో పంచాయతీ రాజ్ విభాగానికి సమర్పించారు. ఈ మ్యాట్రిక్స్ ప్రకారం, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు , జిల్లా పరిషత్తులు లో కోటాలు నిర్ణయిస్తారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగం కు సిఫార్సు చేస్తుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఎన్నికలు దశలవారీగా జరుగుతాయి. మొదటి దశలో జిల్లా పరిషత్తులు చైర్మన్‌లు (31), జెడ్పీటీసీలు లు (566), ఎంపీపీ ప్రెసిడెంట్లు (566), ఎంపిటీసీలు(5,773) ఎన్నికలు. రెండో దశలో గ్రామ పంచాయతీలు (13,000ం) జరుగుతాయి. అయితే ఈ జీవో చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. సెప్టెంబర్ 24న తెలంగాణ హైకోర్టు, 42% బీసీ కోటాపై పిటిషన్‌ను తిరస్కరించింది. "జీవోజారీ కాలేదు, తొందరపడి పిటిషన్ వేశారు" అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇప్పుడు జీవో జారీ అయినందుకు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉందని కోర్టులో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

### చాకలి ఐలమ్మ, మన్మోమన్‌లకు సీఎం నివాళి

తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఆమె పోరాటం తెలంగాణ ఉద్యమానికి స్ఫూరతి అని కొనియాడారు. ఆమె జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే దివంగత ప్రధాని మన్మోహన్‌కు సిఎం నివాళి అర్పించారు. ఆయన జయంతి సందర్భంగా మన్మోహన్‌ను తలచుకున్నారు. ఆర్థికవేత్తగా, సంస్కర్తగా మన్మోహన్ సేవలు చిరస్మరణీయమని అన్నారు.



# మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

మొదటిపేజీ తరువాయి..

30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు- చెప్పారు. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి తీసుకొస్తామన్నారు. జాతీయ భద్రతతో పాటు- ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు- తన సోషల్ మీడియా మాధ్యమం ట్రూత్ ద్వారా ట్రంప్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు తీసుకున్న ఈ నిర్ణయంతో భారతీయ ఫార్మా పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత ఫార్మా కంపెనీలకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తంగా 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసింది. ఇందులో 8.7 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు అమెరికాకే ఎగుమతి అయ్యాయి. అంటే మొత్తం ఎగుతుల్లో ఇది 31 శాతం. ఇక అగ్రరాజ్యంలో ఉ పయోగించే జనరిక్ ఔషధాల్లో 45 శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15 శాతం మన దేశం నుంచి సరఫరా చేసినవే కావడం గమనార్హం.

# కుండపోత వర్షం

మొదటిపేజీ తరువాయి..

వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. దీంతో కార్యాలయాలకు వెళ్లాల్సిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తెలంగాణతో పాటు- హైదరాబాద్ నగరంలో కూడా వర్షాలు దంచి కొడుతున్నాయి. భారీ వానల కారణంగా పలు విమానాలను దారి మళ్లిస్తున్నట్లు- శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు ప్రకటించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కోల్‌కతా - హైదరాబాద్ ముంబై - హైదరాబాద్, పూణే నుంచి శంషాబాద్‌కు రావాల్సిన మూడు ఇండిగో విమానాలను విజయవాడకు దారి మళ్లించినట్లు- అధికారులు తెలిపారు. భారీ వర్షాల ప్రభావం ఇలాగే ఉంటే.. ఇంకా మరికొన్ని విమానాలను కూడా దారి మళ్లించే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే వానల కారణంగా విమాన రాకపోకలకు కూడా ఆలస్యం అవుతోందని చెప్పుకొచ్చారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందికి గురవుతున్నారు. విమానాల రాకపోకలకు ఆలస్యం, మళ్లింపు విషయాన్ని ప్రయాణికులు గమనించాలని శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఉ న్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ మహానగరంతోపాటు- రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని లోతట్టు- ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు- వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ క్రమంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లో జీహెచ్‌ఎంసీ, హైడ్రాతో పాటు- ఎస్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని.. ఆ దిశగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలంటూ సీఎస్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. అందులోభాగం ఉద్యోగులకు ఈ రోజు.. అంటే శుక్రవారం సాఫ్ట్ వేరు నిపుణులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలంటూ ఐటీ- కంపెనీలను ఇప్పటికే సూచించింది. అలాగే వివిధ ప్రాంతాల్లోని రహదారులపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, జీహెచ్‌ఎంసీ బృందాలు రంగలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. బేగంబజార్, కోఠి, నాంపల్లి, హిమాయత్ నగర్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. జంటజలాశయాలు, హుస్సేన్ సాగర్ పూర్తిగా నిండిపోయాయి. దీంతో గేట్లు ఎత్తి నీటిని వదిలారు. ఈ క్రమంలో మరోమారు మూసీ నది ఉ ధృతంగా ప్రవహిస్తోంది. రోడ్లపై భారీ వర్షం వల్ల మూసారాంబాగ్ బ్రిడ్జి పై నుంచి మూసీ వరద ఉ ధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో మూసారాంబాగ్ బ్రిడ్జిపైకి వాహనాలను.. పోలీసులు, రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. భారీ వర్షాలకు ఉస్మాన్ సాగర్ నిండిపోవడంతో పైనుంచి నీటిని దిగువ ప్రాంతాలకు వదలడంతో అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు బ్రిడ్జిపై బారికేడ్లు ఏర్పాటు- చేసి వాహనాలను పూర్తిగా నిలిపివేశారు. దిల్‌సుఖ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త బ్రిడ్జి వైపు దారి మళ్లించారు. ఎగువన కురుస్తున్న కుండపోత వర్షాలతో జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లోకి భారీగా వరద నీరు చేరుతోంది. ఈసా, మూసీ నదుల నుంచి పెద్ద ఎత్తున వరద ప్రవాహం జంట జలాశయాల్లోకి చేరడంతో అవి నిండుకుండలా మారాయి. గంటగంటకు వరద పెరుగుతుండటంతో జలమండలి అధికారులు రెండు జలాశయాల గేట్లను ఎత్తి మూసీలోకి వదులుతున్నారు. సాయంత్రం 4 గంటల వరకు ఉస్మాన్ సాగర్ 11 గేట్లు- 7 ఎడుగుల మేర ఎత్తి 7,986 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో మంచిరేవుల గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాకాలం వచ్చిందంటే గండిపేట జలాశయం గేట్లు- ఎత్తడం, తద్వారా మూసీలోకి భారీ వరద ప్రవాహం కారణంగా నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన రాకపోకలు నిలిచిపోవడం మంచిరేవుల గ్రామ ప్రజలకు శాపంగా మారింది. మూసీ నదిపై నాలుగు చోట్ల కల్వర్టులు ఉన్నా.. అన్నీ కూడా లో లెవెల్‌లో ఉండడంతో గండిపేట జలాశయం నాలుగు గేట్లు- ఎత్తి నీటిని విడుదల చేసిన వెంటనే ఈ కల్వర్టులపై నుంచి వరద ప్రవాహం ఉంటుంది. ఈ క్రమంలో.. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు కల్వర్టులపై నుంచి రాకపోకలు నిలిపివేసారు. ఈ పరిణామం.. మంచిరేవుల గ్రామస్తులకు ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో పెద్ద తలనొప్పిగా మారింది. ఉద్యోగాలు, ఉపాధి కోసం బయటకు వెళ్లిన వారు తిరిగి ఇంటికి చేరుకోవడానికి 4, 5 కిలోమీటర్లు చుట్టూ తిరిగి ఇంటికి చేరుకోవాల్సి వస్తుంది. ఈ సమస్యను అధిగమించేందుకు నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన ప్రస్తుతం ఉన్న కల్వర్టు స్థానంలో పది అడుగుల ఎత్తులో బ్రిడ్జి నిర్మించేందుకు అధికారులు రూ. 40 కోట్లతో ప్రతిపాదనలు చేసి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా మంచి రేవుల గ్రామ ప్రజల సమస్యను గుర్తించి నార్సింగి, మంచి రేవుల గ్రామాల మధ్యన బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## నాటో చీఫ్ వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తం

మొదటిపేజీ తరువాయి..

విషయంలో ఏవిధంగా ముందుకువెళ్తున్నారనే అంశం గురించి రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను భారత ప్రధాని మోదీ ఆరా తీసినట్లు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. ఆయన చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని భారత విదేశాంగ శాఖ శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. ఉక్రెయిన్ యుద్ధం విషయంలో ఎలాంటి చర్చలు జరగలేదని, భవిష్యత్తులో ఇలాంటివి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించింది. ఉక్రెయిన్ యుద్ధంపై భారత ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుకున్నట్లు నాటో చీఫ్ మార్క్ రుటే చేసిన వ్యాఖ్యలు చూశాం. అవన్నీ కూడా పూర్తిగా అవాస్తం, నిరాధారమైనవి. ఏ సమయంలో కూడా ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఈ విషయంపై మాట్లాడలేదు. అసలు ఇలాంటి చర్చలే జరగలేదు. నాటో లాంటి కీలక సంస్థల నాయకులు బహిరంగంగా మాట్లాడేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రధాని మోదీపై నిరాధార, ఊహాజనిత వ్యాఖ్యలు చేయడం ఆమోదనీయం కాదు. ఇంతకుముందు చెప్పినట్లుగానే భారతీయ వినియోగదారులకు తక్కువ ధరకు అందేలా ఇంధన దిగుమతులు చేసుకుంటాం. భారత జాతీయ ప్రయోజనాలు, ఆర్థిక భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాని తెలిపారు. అంతకుముందు ఉక్రెయిన్ యుద్ధంపై నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడిన ఆయన, ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో ఏవిధంగా ముందుకువెళ్తున్నారనే అంశం గురించి రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను భారత ప్రధాని మోదీ ఆరా తీసినట్లు చెప్పారు. రష్యా నుంచి చమురు కొంటున్నందుకు భారత్‌పై సుంకాల భారం పడటంతో పుతిన్ భవిష్యత్ వ్యూహాల గురించి అడిగి తెలుసుకున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. "భారత్‌పై అమెరికా విధిస్తోన్న సుంకాలు రష్యాపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. రష్యా నుంచి చమురు కొంటున్నందుకు భారత్ సుంకాలతో ఇబ్బందులు పడుతోంది. దీంతో పుతిన్‌కు భారత్ నుంచి ఫోన్ వెళ్లింది. ఉక్రెయిన్‌తో యుద్ధం విషయంలో ఏవిధంగా ముందుకు వెళ్లనున్నారనే దానిపై పుతిన్‌ను నరేంద్ర మోదీ ఆరా తీశారు" అని రుటే అన్నారు. మరోవైపు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై మొదటగా 25శాతం సుంకాలు విధించింది అమెరికా. ఆ తర్వాత వాటిపై మరో 25శాతం పెనాల్టీ విధించి మొత్తం 50శాతానికి చేసింది. ఇలా కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి భారత్, చైనాలు నిధులు సమకూరుస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విమర్శిస్తున్నారు. రష్యా కూడా యుద్ధాన్ని ముగించడానికి సిద్ధంగా లేదని, ఈ రక్తపాతాన్ని ఆపేందుకు మరిన్ని శక్తివంతమైన సుంకాలను విధించడానికి సిద్ధమవుతున్నానని తెలిపారు. నాటో దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం షాక్‌కు గురిచేస్తుందని ట్రంప్ ఇప్పటికే పలుమార్లు అసహనం వ్యక్తంచేశారు. అయితే, అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు భారత్ చర్చలు జరుపుతూనే ఉంది.

## స్పీకర్‌తో ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ

మొదటిపేజీ తరువాయి..

పాల్గొన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులకు ఇప్పటికే కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్‌లు వివరణ ఇచ్చారు. అయితే, ఈ నెల 30వ తేదీ వరకూ కడియం శ్రీహరి గడువు కోరారు. ఈనెల 29 నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యక్ష విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. అక్టోబర్ 6వ తేదీ నుంచి 23వ తేదీ వరకు విదేశీ పర్యటనకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెళ్లనున్నారు. విదేశీ పర్యటనకు ముందే ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంపై విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు భేటీ- కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ట్రంప్‌తో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

కావున ఇరుదేశాల ప్రధానులు ఏ విషయంపై చర్చలు జరిపారన్నదానిపై స్పష్టత లేదు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80వ సెషన్స్‌లో భాగంగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అమెరికాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా వైట్‌హోస్‌ను మొదటిసారిగా సందర్శించారు. అమెరికా కాలమానం ప్రకారం గురువారం సాయంత్రం 4.52 గంటలకు షరీఫ్ బృందం శ్వేతసౌధంకు చేరుకుంది. ఆ సమయంలో ట్రంప్ మీడియా సమావేశంలో ఉండడం వల్ల దాదాపు గంట పాటు అమెరికా అధ్యక్షుడి కోసం పాక్ నేతలు వేచి చూడాల్సి వచ్చింది. మీడియా సమావేశంలో పాల్గొన్న ట్రంప్ పాక్ ప్రధానిపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆయన ఒక గొప్పనేత, గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మీడియా సమావేశం అనంతరం ఓవల్ కార్యాలయానికి చేరుకున్న ట్రంప్ షరీఫ్‌తో భేటీ అయ్యారు. ఇదిలా ఉండగా పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్ 2015లో వైట్‌హౌస్ ను సందర్శించారు. రెండు దేశాలు పాకిస్థాన్ దిగుమతులపై 19 శాతం సుంకాన్ని విధించే వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ ఏడాది జూన్ నెలలో భారత్ అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌తో ట్రంప్ భేటీ అయ్యారు. శ్వేతసౌధంలోని క్యాబినెట్ గదిలో విందు ఇచ్చారు. తాజా జరిగిన ఈ పరిణామం ప్రాధాన్యతను సంతరించుకుంది. మరోవైపు గురువారం న్యూయార్క్‌లో జరిగిన %+%20 విదేశాంగ మంత్రుల సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రస్తావించారు. ఉగ్రవాదం పట్ల ప్రపంచం ఏ మాత్రం సహనం చూపకూడదని అన్నారు. ఉగ్రవాదుల మధ్య విస్తృత నెట్‌వర్క్‌ను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకునేవారే అంతర్జాతీయ సమాజానికి పెద్ద సేవ చేస్తారని జైశంకర్ వివరించారు. ఆర్థిక అస్థిరత్వం, ఘర్షణలు, ఉగ్రవాదం వంటి సవాళ్లను ప్రపంచం ఎదుర్కొంటోందని, ఐక్య రాజ్య సమితి వంటి ప్రపంచ సంస్థలు సంక్షోభాలను పరిష్కరించడంలో విఫలం అవుతున్నాయని విమర్శించారు.

## స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్



బజార్ హత్నూర్ ప్రజాజ్యోతి 26 సెప్టెంబర్ : బజార్ హత్నూర్ పీహెచ్సీలో డాక్టర్ భీమ్రావు ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ డాక్టర్స్ అయినా జనరల్ సర్జన్ డాక్టర్ హరిప్రసాద్ చర్మవ్యాధి వైద్యుడు డాక్టర్ రవి ప్రసాద్ అర్తోపెడిక్ వైద్యుడు అహ్మద్, ఈ ప్రోగ్రాంలో మారు మూల ప్రాంతాల నుండి సుమారుగా 280 మంది వచ్చారు.. వచ్చిన పేషంట్లని వైద్యుల బృందం మహిళలకు రక్తహీనత. రక్త పరీక్షలు. రొమ్ము గడ్డలు. థైరాయిడ్. రుతుస్రావం. గర్భసంచికి సంబంధించిన సమస్యలపై. పరీక్షలు చేసి చికిత్స అందించారు. మహిళలు వ్యక్తిగత పరిశుభ్రతపై పౌష్టికాహారం విలువలపై ప్రత్యేక ఆరోగ్య అవగాహనను కల్పించారు. ప్రత్యేకమైన కేసులను రిమ్స్ కి రిఫర్ చేశారు. అలాగే ఏ ఎం సి/ పి ఎం సి పరీక్షలను వైద్యురాలు శిల్ప. రోగులకు మందులు పంపిణీ చేశారు కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఉత్సవ, వైదిక బ్రాహ్మణ సంఘాల సమిష్టి నిర్ణయం

– 1న దుర్గ నిమజ్జనం 2న దసరా 4బతుకమ్మ పండగా జరుపుకోవాలి



ఖానాపూర్ సెప్టెంబర్ 26( ప్రజాజ్యోతి) : ఖానాపూర్ హిందూ ఉత్సవ సమితి వైదిక బ్రాహ్మణ సంక్షేమ సంఘము సమిష్టిగా నిర్ణయించిన ప్రకారము ఈ సంవత్సరము అక్టోబర్ 1 భుధవారము అమ్మవారి విగ్రహాల నిమజ్జనము రెండు అక్టోబర్ గురువారము దసరా (విజయదశమి) స్థానిక జూనియర్ కళాశాల గ్రౌండ్లో రావణ కాష్ట రాంలీలా కార్యక్రమము అక్టోబర్ 4 శనివారము బతుకమ్మ నిమజ్జనోత్సవ పండుగలను జరుపుకోవాలని ఖానాపూర్ పట్టణ వైదిక బ్రాహ్మణ సంఘము అధ్యక్షులు ప్రసన్న ఆంజనేయ ఆలయ పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మచే నిర్ణయించ పడిందని హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, మంత్రరాజం సురేష్, ప్రధానకార్యదర్శి శెట్టి శ్యామ్ మోహన్ రావు, కోశాధికారి కరిపే శ్రీనివాస్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు గౌరికర్ రాజు ప్రచార కార్యదర్శి చింతామణి శ్రీనివాస కృష్ణ;స్వామి ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్ బాల సంకుల రాజేందర్ తుమ్మెనపల్లి లక్ష్మణ్ ఎడ్ల రాజేశ్వేర్ తదితరులు పాల్గొన్నారు సమస్త హిందూ బంధువులు వైదిక బ్రాహ్మణులు నిర్ణయించిన తీరులో పండగలు అత్యంత భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.

## పీసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరల పంపిణీ



జన్నారం, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) : పీసిఆర్ (పూర్ణచందర్ రావు) ఫౌండే షన్ ఆధ్వర్యంలో మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీలోని గాంధీ నగర్లో 50 మంది మహిళలకు శుక్రవారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని చీరలను అందజేసినట్లు పీ.సి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భూమారావు,చకినాల భూమేష్, చింతల సతీష్, మేడిశెట్టి సత్యం, పొనకల్ మాజీ ఎంపీటీసీ రాగుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటాలకు అంగన్వాడీల పాలభిషేకం



జన్నారం, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) : అంగన్వాడీ లకు గత 50 ఏళ్లలో ఏ ప్రభుత్వం దసరా సెలవులు ఇవ్వలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు దసరా సెలవులు ఇవ్వడాన్ని హర్షిస్తూ శుక్రవారం మండల కేంద్రం లో ఎ ఐ టీ యూ సీ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ ముజాఫర్ అలీఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మి నారాయణ, పార్టీ నాయకులు మామిడి పెల్లి ఇందయ్యా,దుమ్మ ల రమేష్, ఏ ఐ టీ యూ సీ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల సరస్వతి, మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలగోరి అటవీ ప్రాంతంలో గుడిసెల తొలగింపు





జన్నారం, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) : కవ్వాల్ టైగర్ జోన్ లోని జన్నారం డివిజన్ ఇంధనపెల్లి రేంజ్ కవ్వాల్ సెక్షన్ సోనాపూర్ తండా బీట్ లోని పాలగోరి అటవీ ప్రాంతంలో ఆసిఫాబాద్ జిల్లా లోని సిర్పూర్ (యు), జైనూర్, లింగాపూర్ మండలాలకు చెందిన గిరిజనులు రెండు నెలల క్రితం అక్రమంగా వేసుకున్న గుడిసెలను ఎఫ్.డి.ఓ రామ్మోహన్ ఆధ్వర్యంలో లక్షెటిపేట సి.ఐ రమణ మూర్తి, తహశీల్దార్ రాజా మనోహర్ రెడ్డి ల సమక్షంలో అటవీ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా ఎఫ్.డి.ఓ రామ్మోహన్ మాట్లాడుతూ పాలగోరి అటవీ ప్రాంతంలో అక్రమంగా గుడిసెలు వేసుకున్న గిరిజనులకు చల్స్ సార్లు కౌన్సిలింగ్ నిర్వహించినప్పటికీ,వారు వారిలో మార్పు రాలేదని,అంతేకాకుండా విలువైన టేకు చెట్లను నరికి వేశారని తెలిపారు. ఇప్పటికి 26 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా వారికి 14 రోజులు రిమాండ్ విధించిన విషయం తెలిసిందే.పాలగోరి అటవీ ప్రాంతంలో వేసుకున్న అక్రమ గుడిసెలను తొలగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ రేంజ్ అధికారులు శ్రీధరా చారి, సుష్మారావు రత్నాకర్ రావు అనిత హఫీజోద్దీన్, ఎస్సై గొల్లపల్లి అనూష, అటవీశాఖ శాఖ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిది

అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్





నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి) : చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని జిల్లా స్థానిక అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని గుర్తు చేశారు. నాటి కాలంలోనే దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణా పోరాటాల చరిత్రలో ఒక గొప్ప అధ్యయనాన్ని లిఖించిందని తెలిపారు. వెట్టి చాకిరి నిర్మూలనకు పాటుపడిన గొప్ప మహిళ అని వివరించారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని అకాంక్షించారు. చాకలి ఐలమ్మ లాంటి వీర వనితల చరిత్రను నేటి తరం ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు,రజక సంఘం అధ్యక్షులు సట్ల నర్సయ్య, శంకర్, సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ



కౌటాల సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి : భూమి నాది పండిన పంట నాది తీసుకెళ్లడానికి ఆ దొర ఎవ్వడు అంటూ బడుగు జీవుల రక్తాన్ని పీల్చే దొరలకు ఎదురోడి నిలబడిన. దిశాలి. చాకలి ఐలమ్మ. దొరల గుండెల్లో మంటలు రేపిన అగ్ని కణం. ఆమె తన అక్కుల కోసం జరిపిన పోరాటం ప్రతిఘటన మహిళ లోకానికి యువతరానికి ఆదర్శం భూమికోసం భుక్తి కోసం ప్రజలను కూడా కట్టిన ఆమె పోరాటపడిన స్ఫూర్తిదాయకం. తెలంగాణ సాయుధ రైతంగా పోరాటానికి దారి చూపిన వీర వనిత ఆమె పేరు లేనిదే తెలంగాణ సహాయుదా రైతాంగం పోరాటం లేదంటే అతియేక్తి కాదు ప్రశ్నిస్తూ ప్రాణాలు పోతాయి అన్నంత భయంతో బతుకుతున్న నేటి తరానికి ఆమె మార్గదర్శి. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న ఆమె జీవితమే నిదర్శనం. చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను కౌటాల గ్రామపంచాయతీ భవనంలో. రాచకొండ అశోక్ రజక సంఘ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌటాల ఎంపీడీవో అశోక్. కౌటాల మండల కార్యదర్శి సాయి కృష్ణ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బండి రాజేందర్. ఆత్రం భుమయ బిజెపి మండల ఉపాధ్యక్షుడు. ఎలుములే మధుకర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి. తదితరులు పాల్గొన్నారు..

## ప్రత్యేక వైద్య నిపుణులు అందిస్తున్న వైద్య సేవలను ఉపయోగించుకోవాలి

మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత





మంచిర్యాల, 26, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : ప్రత్యేక వైద్య నిపుణులు ద్వారా ఫిజీషియన్ డెర్మటాలజీ చిన్నపిల్లల వైద్య నిపుణులు సైకియాట్ డెంటల్ ఇంకా ఏంటి వైద్యుల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామని ఈ వైద్య సేవలను ఉపయోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.అనిత కోరారు. జిల్లాలో శుక్రవారం జరుగుతున్న ఆరోగ్యమైన శక్తివంతమైన కుటుంబము స్వశక్తి నారి సశక్తు పరివారం అభియాన్ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము భీమినిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ప్రత్యేక వైద్య శిబిరంలో పాల్గొంటున్న డాక్టర్ రాము నాయక్ సైకియాట్రిక్, డెంటల్ సర్జన్ డాక్టర్ అనిల్, వైద్యాధికారి లతో తో మాట్లాడారు. ఈ సందర్భంగా తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 95 మందికి స్త్రీలకు పరీక్షలు, చికిత్సలు అందించి అవగాహన కల్పించారు. అదేవిధంగా జిల్లాలో ఇప్పటివరకు 36 వైద్య శిబిరములను ఏర్పాటు చేసినట్లు సుమారు 19 వేల మందికి స్త్రీలకు చికిత్సలు అందించినట్టు అధికారిని డాక్టర్ ఎస్ అనిత తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ముఖ్యంగా స్త్రీ లందరికి మాతా శిశు సంరక్షణ 100 శాతం టీకాలను ఇప్పించడము, చెవి, ముక్కు, గొంతు అసంక్రమణ వ్యాధులైన బిపి దయాబెటిస్ క్యాన్సర్ల పైన నిర్ధారణ పరీక్షలు, అదేవిధంగా తెలంగాణ దయాగ్నస్టిక్స్ ద్వారా ఉచిత పరీక్షలు వంట నూనెను తగ్గించుకొనడం పౌష్టికాహారాన్ని తీసుకొనడం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషణ మహోత్సవాలను జరుపుకొని పోషకాహార పదార్థాలను తీసుకొనడం అదేవిధంగా యోగా ద్వారా జీవనశైలిలో మార్పులు తెచ్చుకొనుటము ఆయుష్ ఆరోగ్య కార్యక్రమాలను ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల ద్వారా తెలియజేయడము జరిగిందన్నారు. కంటికి సంబంధించిన పరీక్షలు అద్దాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని, అందువల్ల స్త్రీలందరూ ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరారు. అదేవిధంగా వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటివి ప్రభలకుండా ప్రతి వారంలో రెండు రోజులపాటు డ్రై డే పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ఇంటి చుట్టూ నీరు నిలువ లేకుండా చేసుకోవాలని అవగాహన కల్పించారు . అదేవిధంగా ప్రధానమంత్రి మాతృ యోజన నిశ్చయమిత్ర జాతీయ టీవీ కార్యక్రమాలు, టీబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్టులను అందజేయడం జరుగుతుందని, ముఖ్యంగా ఈ ప్రత్యేక వైద్య శిబిరాలలో హైదరాబాదు నుంచి వైద్యులు, వైద్య సిబ్బంది, ఐఎంఎ తరఫున ప్రైవేటు వైద్యులు పాల్గొంటున్నారని తెలిపారు .నేటి ఈ కార్యక్రమంలో శ్రీమతి ప్రశాంతి డిపిఓ శ్రీమతి పద్మ, డిపిహెచ్ఎన్ డాక్టర్ అనిల్ కుమార్, వైద్యాధికారి జలపతి, సుప్రవైజర్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది,తో సమీక్షలు జరిపారు. ఇదే గ్రామంలో నీటి నిల్వ ప్రదేశాలలో దోమల ఆర్వాలను చంపడానికి యాంటీ లార్వెల్ కార్యక్రమాలు చేపట్టి, అవగాహన కార్యక్రమాల ద్వారా వ్యాధులను దూరం చేయవచ్చునని తెలిపారు.

## కొలిండియా, సింగరేణి బొగ్గుగని కార్మికులకు రికార్డు స్థాయి పిఎల్ఆర్ బోనస్

– ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు
– ఎస్ఆర్పి –3 గని వద్ద కార్మికుల సంబరాలు





మంచిర్యాల, 26, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : కొలిండియా, సింగరేణి బొగ్గుగని కార్మికులకు రికార్డు స్థాయి పిఎల్ఆర్ బోనస్ 1 లక్ష 3 వేలను చెల్లించనున్నట్లు ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి–3 గని వద్ద సంబరాలు జరుపుకున్నారు. నిన్న రాత్రి (25 న కోల్కత్తాలో జరిగిన పిఎల్ఆర్ బోనస్ మీటింగ్లో మూడుసార్లు మీటింగ్ని బహిష్కరించి దాదాపు రాత్రి 11 సమయంలో నాలుగవసారి ఒప్పందం కుదిరిందన్నారు. దీనిపై శ్రీరాంపూర్ ఏరియా నాయకత్వం జనక్ ప్రసాద్కు ధన్యవాదాలు తెలుపుతూ ఎస్ఆర్పి –3 గని వద్ద సంబరాలు చేసుకుని కార్మికులకు ఈ బోనస్ ను ఇప్పిస్తున్నందుకు జన ప్రసాద్ సార్కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జెట్టి శంకర్రావు మాట్లాడుతూ, సింగరేణి బొగ్గుగని సంస్థ కార్మికులకు ఈ సంవత్సరం ప్రాఫిట్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్ ) బోనస్ 1 లక్షా 3 చెల్లించనున్నట్లు అధికారికంగా ప్రకటించారని, ఇది గత సంవత్సరం 2024లో బోనస్ అయిన 93 వేల 750 ఇస్తీ ఈ సారి అదనంగా 9 వేల 250 అధికం అన్నారు . జేబిసిసిఐ స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు . తొలుత కొంతకాలం పాటు ఐఎన్టీయూసీని సమావేశాలకు దూరంగా ఉంచేందుకు కొన్ని పార్టీల అనుబంధ యూనియన్స్ కుట్రలు జరిగినప్పటికీ, ఈ నెల 2న కోర్టు తీర్పు అనంతరం ఐఎన్టీయూసీ అధికారికంగా కమిటీ సమావేశంలో పాల్గొనగలిగిందన్నారు. ఐఎన్టీయూసీ నేతలు పోరాట పటిమతో, ప్రత్యేక కృషితో విజయాన్ని సాధించారన్నారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ నేతలు అనూప్ సింగ్, ఎస్ క్యు . జామ, బి. జనక్ ప్రసాద్, యూనియన్ సెక్రటరీ జనరల్, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, తెలంగాణ మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ లు పాల్గొన్నారని ,ఈ నేతల కృషి, ప్రత్యేక చర్చలతో బోనస్ మొత్తాన్ని లక్ష మూడు వేల రూపాయలకు పెంచగలిగారన్నారు.

పిఎల్ఆర్ బోనస్ తో పాటు బి. జనక్ ప్రసాద్ సింగరేణి యాజమాన్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో సానుకూల చర్చల కారణంగా సింగరేణి 2024–25 ఆర్జిత లాభాల్లో సింగరేణి కార్మికులకు 34 శాతం వాటా సాధించినం దుకు కార్మికులకు కృతజ్ఞతలు, అభినందనలన్నారు. తమ యూనియన్ నాయకత్వం, ముఖ్యంగా బి.జన ప్రసాద్ నిరంతరం కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, మరోసారి విజయం సాధించారని, ఈ విజయం మొత్తం కార్మిక వర్గానికి ప్రయోజనం చేకూర్చే విధంగా ఉందన్నారు. అదేవిధంగా గని వద్ద నేడు జరిగిన దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా గనిపై కొలువుదీరిన దుర్గామాత అమ్మవారిని దర్శించు కుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు సిహెచ్ భీమ్ రావు, గరిగస్వామి, కలవేన శ్యామ్, తిరుపతి రాజు, పేరం రమేష్, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్,భీమ్ రవి, చాట్లో అశోక్, ఐరెడ్డి తిరుపతిరెడ్డి, లాగల శ్రీనివాస్, మనోజ్, వెంకటే శ్వర్లు, జీవన్రావు, గోపాల్ రెడ్డి, పిన్నింటి మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

– బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే





నిర్మల్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలోని గాజుల్ పేట్ కాలనీలో రూ.20 లక్షలతో చిలకల చిన్నమ్మ ఆలయ నిర్మాణ పనులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం కాలనీలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

– ఐలమ్మ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే,



సారంగాపూర్, సెప్టెంబర్ 26, (ప్రజాజోతి) : తెలంగాణ వీరనారిగా పేరొందిన చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నివాళులర్పించారు.సారంగాపూర్ మండలం ఆలూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన తొలి భూ పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీరనారి అని కొనియాడారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా ఆమె చేసిన తిరుగుబాటు స్ఫూర్తిదాయకమైన చరిత్రను అందించిందని అన్నారు. తెలంగాణ ఉద్యమాల్లో ఐలమ్మ పాత్ర ఎంతో ఉందన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని, ఆశయాలను ముందుకుతీసుకెళ్లాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కాల్వ నరేష్, రాం శంకర్ రెడ్డి, బడి పోతన్న, బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం నాయకులు మునిమన్కలా లక్ష్మణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





సారంగాపూర్, సెప్టెంబర్ 26, (ప్రజాజోతి) : సారంగాపూర్ మండలం ఆలూర్ గ్రామంలో రూ.32.50 లక్షలతో స్వర్ణ వాగు ఎడమగట్టుపై గల లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధ రణ పనులు త్వరలో పూర్తి చేయాలని అధికారులకు అదేశించారు. పనులు పూర్తయితే గ్రామంలో రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు, మండల అధ్యక్షులు కాల్వ నరేష్, భూమారెడ్డి, బీరవెల్లి మాజీ సర్పంచ్ ఎల్లయ్య,బడి పోతన్న, అంబాజీ నాయక్,కార్యకర్తలు ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తర్లపాడు గ్రామంలో 8 లక్షల 50 వేలచే అమ్మవారి అలంకరణ



ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) : శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఖానాపూర్ మండలం తర్లపాడు గ్రామంలో వినూత్నంగా అమ్మవారిని 8లక్షల 50 వేల నోట్లతో అలంకరించారు శుక్రవారం లక్ష్మీవారం కనుక అమ్మవారి లక్ష్మీదేవి అని లక్ష్మి కరంగా కొలిచే నోట్లతోనే అలంకరించాలన్న ఉద్దేశంతో గ్రామంలో గల ఉత్సవ కమిటీ అంతా కలిసి తల ఇన్ని డబ్బులు తెచ్చి అమ్మవారినినోట్ల తొ అలంకరించి ఆకర్షింపజేశారు ప్రత్యేక పూజలతో పాటు కుంకుమ పూజ తదితర పూజలు చేసి అమ్మవారిపై భక్తుని తర్లపాడు గ్రామస్తులు చాటుకున్నారు.

## రజక మండలి ఆధ్వర్యంలో ఐలమ్మ వేడుకలు



సారంగాపూర్,సెప్టెంబర్ 26, (ప్రజాజోతి) : మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి రజక మండలి మండల అధ్యక్షులు చందాల సాయినాథ్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో మహారాజు రవి మాట్లాడుతూ ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం పోరాటాన్ని కొనసాగించిందని వెట్టినివెతిరేకిస్తూ, భూస్వాముల నిరంకుషత్వానికి ఎదురొడ్డి పోరాటంకొనసాగించిదని, తెలంగాణలో జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో పాల్గొని ఉద్యమనికి వన్నె తెచ్చిందని వీరనారి మా యొక్క రజక జాతికి ప్రత్యేకమైనటువంటి గుర్తింపును తీసుకు వచ్చినటువంటి గొప్ప మహాత్మురాలుఅని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు మునిమాన్కల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాత మంచిర్యాల రామాలయం శివాలయం భక్తాంజనేయ దేవస్థానంలో సాముహిక చండి హోమము

మంచిర్యాల, 26, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) : పాత మంచిర్యాల రామాలయం శివాలయం భక్తాంజనేయ దేవస్థానంలో అంగరంగ వైభవంగా దుర్గాదేవి నవరాత్రులు నిర్వహించడం జరుగుతున్నదని, అందులో భాగంగా గౌతమి దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సాముహీకా చండి హోమము అలాగే మహా అన్నదానం నేడు (27 శనివారం న) నివహిస్తున్నట్లు పాత మంచిర్యాల ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు .ఉదయము 8 గంటలకు 108 మంది జంటలతో సామూహిక చండి హోమంను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమంలో పాత మంచిరాల ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఆ అమ్మవారికి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

### వీరనారి చాకలి ఐలమ్మ
# జీవితం అందరికి స్ఫూర్తి దాయకం

– సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీకగా ఐలమ్మ ఆదర్శప్రాయం
– వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని, ఆమె జీవితం అందరికి స్ఫూర్తి దాయకమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సముదాయంలో చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి కలెక్టర్, ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని, ఆమె జీవితం అందరికి స్ఫూర్తి దాయకమని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ అన్ని వర్గాల హక్కుల సాధన కోసం పోరాటం చేసిన ధీరవనిత అని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీకగా ఐలమ్మ అందరికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. చాకలి ఐలమ్మ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్దీన్ ఖాన్, సామాజికవేత్త రాజా రామ్ ప్రకాష్, రజక సంఘం జిల్లా నాయకులు బండలయ్య, ఇతరులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటేష్, రాజు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### భక్త మార్కండేయ దేవాలయంలో
# ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో దర్శనం





**మల్దకల్ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి డివిజన్):** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా ఐదవ రోజు మహాలక్ష్మి దేవి అవతారంలో వైభవంగా జరిగాయి.మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో బుధవారం అమ్మవారిని శ్రీ మహాలక్ష్మిదేవిగా 21,574 రూపాయల కరెన్సీతో పద్మశాలియులూ అమ్మవారికి అలంకరించారు. ఆలయ అర్చకులు శ్రావణ్ విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి క్షీరన్నం,పూర్ణాలు నివేదన చేశారు. సాయంత్రం పద్మశాలి మహిళామణులచే సామూహిక కుంకుమార్చన,భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ంభక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు దామ నరేష్,కమిటీ సభ్యులు,దామ భీమరాయుడు,పులిపాటి రామాంజనేయులు, క్యామ శివ,కొంకతీ మధు,కెంచె ఆనంద్,దామ సురేందర్,నీలి నాగేష్,వినోద్,అశోక్,శ్రీకాంత్ తదితరులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నకిలీ సందేశాలకు ఎవరూ స్పందించవద్దు

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** కొందరు సైబర్ నేరగాళ్లు నకిలీ సందేశాలను పంపిస్తున్నారని, వాటికి ఎవరు స్పందించవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలియజేశారు. సైబర్ నేరగాళ్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ నేడొక ప్రకటనలో తెలియజేశారు. ౦84 329196048 అనే నెంబర్ నుంచి పలువురు తహసీల్దార్లకు కలెక్టర్ ఫోటోతో నకిలీ సందేశాలు వెళ్లిన నేపథ్యంలో ఈ ప్రకటన చేసినట్లు ఆయన తెలిపారు.

### వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని
# ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

– మహిళ శక్తికి, ధైర్యానికి ప్రతీక ఐలమ్మ
– త్యాగాలు, ధైర్యం సామాజిక సమానత్వానికి మార్గదర్శకం ఐలమ్మ






**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సాయుద పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసే ఉద్యమానికి ఊపిరి పోసి తన ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన వీర వనిత చాకలి ఐలమ్మ ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులుర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ప్రముఖ వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటానికి నాంది చాకలి ఐలమ్మ తన చిన్న వయసులోనే భూస్వామ్య వ్యతిరేకంగా శక్తివంతమైన పోరాటాన్ని చేపట్టారన్నారు. భూములను ఆక్రమించుకున్న నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మని స్మరించుకున్నారు. చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారన్నారు. సామాజిక న్యాయం కోసం, పేదల హక్కుల కోసం పోరాడిన ఆమె నిజమైన వీరవనిత అని కొనియాడారు. ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చేసిన త్యాగాలు ఈ తరం వారికి ఆదర్శం" అని వారి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యతని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, డిసిఆర్బీ డిఎస్పీ ఉమా మహేశ్వర్ రావు, కార్యాలయం ఏఓ సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీసు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో వాసవి మాత

**మల్దకల్ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి డివిజన్):** దసరా నవరాత్రి ఉత్సవాలు 5వ రోజు వైభవంగా జరుగుతున్నాయి. మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శు క్రవారం అమ్మవారిని శ్రీ మహాలక్ష్మిదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు రమేష్ ఆచారి రవి చైతన్య ప్రద్యుమ్నలు విశేష పూజలు, లక్ష్మి, హెూమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన చేశారు. శుక్రవారం పూజా దాతలు మనసాని అశోక్ అండ్ సన్స్, ముత్యాల లక్ష్మయ్య అండ్ సన్స్, వేణుగోపాల్ దంపతులు పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు వ్యవస్థాపకులు మనసాని నాగరాజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయక
# జీవితం నేటి తరాలకు మార్గదర్శకం

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** సమాజంలో అన్యాయం, అణచివేతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయక జీవితం నేటి తరాలకు మార్గదర్శకం అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి వివిధ బి.సి సంఘాల ప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా తన జీవితాన్ని త్యాగం చేసారని అన్నారు. ఐలమ్మ పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా మొత్తం సమాజానికి స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి ఇందిర, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ఎన్. ఐ.సి సమావేశ మందిరం లో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పూల మాల వేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె .జనార్ధన్, ఇంచార్జి డి. ఎం.హెచ్ .ఓ పద్మజ, కలెక్టరేట్ ఏ. ఓ. సువర్ణ రాజ్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

– డీఎస్పీ లింగయ్య మీడియా సమావేశం







**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** అంతరాష్ట్ర ముగ్గురు దొంగల ముఠాను అరెస్టు చేసి వారి నుంచి నాలుగు లక్షల విలువైన ఐదు పైన్ బైకులను స్వాధీనం చేసుకొని నిధృతులను రిమాండ్ చేసినట్లు నారాయణపేట డీఎస్పీ లింగయ్య తెలిపారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ఎన్.లింగయ్య మాట్లాడుతూ పట్టణానికి చెందిన రెహమాన్ అనే వ్యక్తి ఇటీవల ఇంటి ముందు పార్క్ చేసిన బైక్ ను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయగా కర్ణాటకకు చెందిన దుర్గప్ప, ఎల్లప్ప ముఠాగా ఏర్పడి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో బైకులు దొంగతనం చేసి రాయచూర్ లో బైక్ మెకానిక్ గా ఉన్న శంషోద్దీన్ కు అప్పగించగా ఆయన వీటిని అమ్మి పెట్టేవాడని తమ ఎంక్వయిరీలో తెలిందని డీఎస్పీ తెలిపారు . ఈ సెర్చ్ ఆపరేషన్ లో పనిచేసిన అశోక్.నరేష్. శశి.శ్రీకాంత్ కానిస్టేబుల్స్ ను అభినందించారు. ఇట్టి మీడియా సమావేశంలో సీఐ రామలాల్, మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ సుధాకర్



**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 26:** గురువారం రాత్రి నుండి వర్షం పడుతుండగా గాలి, వానకు గద్వాల్ నుండి మల్దకల్ వెళ్లే రహదారిలో బూడిదపాడు స్టేజ్ సమీపంలో వర్షంకు పొడవైన చెట్టు విరిగి దారికి అడ్డుగా పడడంతో రవాణా పరంగా ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు అయ్యాయి.అదే రోడ్డు మార్గాన జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పోలీస్ స్టేషన్ విధులకుహాజరయ్యేందుకు కానిస్టేబుల్ సుధాకర్ వెళ్తుండగా రహదారిపై విరిగిన చెట్టును గమనించి చెట్టుకొమ్మను తొలగించడం జరిగింది. రోడ్డు మీద ఉన్న చెట్టును తొలగించి ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా సహాయం చేసి మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ సుధాకర్. ఆదే రోడ్డు మార్గాన వెళుతున్న ప్రయాణికులు కానిస్టేబుల్ సుధాకర్ ను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

# లక్ష్మీదేవి అవతారంలో వాసవి మాత



**దేవరకద్ర సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం వాసవి మాత లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మండల కేంద్రంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి అర్చకులు ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. బతుకమ్మ ఆటలు ఆడారు. భక్తుల సందడితో ఆలయం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంగంబండ జలాశయంలోకి భారీ వరద ఉధృతి


– 2 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్న అధికారులు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** ఎగువ కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పెద్దవాగు ఉదృతంగా ప్రవహిస్తూ భారీగా వరద నీరు నారాయణపేట జిల్లా మక్తల్ మండలం సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి వచ్చి చేరుతుండడంతో అప్రమత్తమైన ఇరిగేషన్ అధికారులు డిఈ సురేష్,ఏఈలు సంజీవ్, భానుచంద్ రెండు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సంగంబండ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి నిలువ 3.317 టీఎంసీలు కాగా ప్రస్తుతం రిజర్వాయర్ లో 2.62 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి ఎగువ పెద్దవాగు నుండి 1000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో రెండు గేట్ల ద్వారా 1000 క్యూసెక్కుల వరదనీరు దిగువకు చేరుతుంది. ఎగువ పెద్దవాగు నుండి వస్తున్న వరద నీటిని అధికారులు రెండు గేట్ల ద్వారా యధావిధిగా దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా డిఈ సురేష్ మాట్లాడుతూ సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ దిగువ పెద్దవాగు పరివాహ ప్రజలు ఎవరు కూడా వాగులోకి వెళ్ళవద్దని అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

### భారీ వర్షాల నేపథ్యంలో
# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లాలో కురుస్తున్న ఓ మోస్తరు నుండి భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్, ఆర్.డి.ఓ, తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించి తగు సూచనలు చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, నీట మునిగే అవకాశం ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. మండల స్థాయి పోలీస్, విద్యుత్ , గ్రామ పంచాయతీ సిబ్బంది తో కలిసి గ్రామాలలో విద్యుత్ పోల్ లను ముట్టుకోకుండా ప్రజలను, గొర్రెల కాపరులు తమ గొర్రెలను వర్ష పరీవాహక, లోతట్టు ప్రాంతాలకు తీసుకెళ్లకుండా అప్రమత్తం చేయాలని, గ్రామంలో విస్తృత ప్రచారం గావించి ప్రజలకు జాగ్రత్తలు తెలుపాలని సూచించారు. గ్రామాలలో పాడుబడ్డ ఇళ్ళలో నివాసం వున్న వారిని, వర్షం వలన కూలిపోవడానికి సిద్ధముగా వున్న ఇళ్ళనుంచి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఎక్కడైనా చెరువులు నిండి ప్రవహిస్తే ప్రమాదపు సూచికలు ఏర్పాటు చేసి ఎవరు అక్కడికి వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అత్యవసరం పని వుంటే మాత్రమే బయటకు రావాలని సూచించారు.

### మహాలక్ష్మి అవతారంలో
# భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

**దేవరకద్ర సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు అయినా శుక్రవారం శివాలయంలో ఏర్పాటుచేసిన అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. అనంతరము ఆలయ ప్రాంగణం వద్ద మహిళలు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మ ఆటలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లిపోయినది. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఉత్సాహ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాటు చేశారు.



## స్థానిక ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం



**పరకాల, సెప్టెంబర్ 27, (ప్రజాజ్యోతి) :** రానున్న గ్రామ పంచాయతీ యంపీటీసీ రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించిన స్టేజ్ 1 ఆర్ఓలు, ఏఆర్ఓలు. స్టేజ్ 2 ఆర్ఓ లకు, పిఓ లకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో టిఓటిలు రాజారాం, శివకుమార్, మహేందర్‌లు ఎన్నికల నిర్వహణ గురించి ప్రతి విషయాన్ని క్లుప్తంగా వివరించారు.

## చేనేత కార్మికుడికి పద్మశాలిల ఆర్థిక సహాయం..



**పరకాల, సెప్టెంబర్ 27, (ప్రజాజ్యోతి) :** చేనేత కార్మికుడు ముదిగొండ రఘు ఇటీవల అకాల మరణం చెందారు. నివాసం లేక, ఆర్థికంగా ఎంతో కష్టాల్లో ఉన్న ఈ కుటుంబాన్ని పరామర్శించేందుకు పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు బాసని దయాకర్, దుంపేటి నాగరాజు ఒక్కొక్కరు రూ.3000 చొప్పున, పోప సభ్యులు చల్లా లక్ష్మణ్ రూ.2000, పద్మశాలి సంఘం నాయకుడు వేముల ఆంజనేయులు రూ.1000 సహాయం అందించారు. మొత్తం రూ.9000 నగదు కుటుంబ సభ్యులకు అందజేయబడింది. అలాగే పలువురు కుల ప్రముఖులు ఫోన్ పే ద్వారా కూడా ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. రఘు కుటుంబానికి, ముఖ్యంగా పిల్లల చదువుకు కావలసిన సహాయాన్ని పద్మశాలి సంఘం అందించేందుకు నిరంతరం తోడుంటుందని నాయకులు హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులుగా మహానామ గోవిందు



**పరకాల, సెప్టెంబర్ 27, (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులుగా హనుమకొండ నగరానికి చెందిన మహానామ గోవిందును నియమిస్తున్నట్లు హనుమకొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ తెలిపారు. ఈ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మహానామ గోవిందు మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ ఉమ్మడి జిల్లాల కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్, రాష్ట్ర పీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కో కన్వీనర్ దళిత రత్న నత్తి కోర్నెల్, రాష్ట్ర కార్యదర్శి దబ్బేడ రమేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటు చోరీపై యూత్ కాంగ్రెస్ అవగాహన కార్యక్రమం



**పరకాల, సెప్టెంబర్ 27, (ప్రజాజ్యోతి) :** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆహ్వానం మేరకు, రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దిలీప్ రాజ్ ఆదేశాలతో పరకాల మున్సిపల్ పరిధిలోని 56వ బూత్‌లో ఓటర్ల జాబితాను పరిశీలించిన యూత్ కాంగ్రెస్ నేతలు, బీజేపీ–ఈసీ కుమ్మకుతో జరుగుతున్న ఓటు చోరీపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు జెమిని కోమల, జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్ పాల్గొన్నారు. పార్టీ నాయకులు అనంతరావు, రమేష్, సంపత్, దశకోటి, కవిత, కిషోర్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తి

**– ఎమ్మెల్యే నాయిని**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రభాగంలో నిలిచిన ధైర్యవంతురాలు చాకలి ఐలమ్మ అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున హనుమకొండ జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాటం నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి. ఆమె సామాన్య వర్గానికి చెందినప్పటికీ, సామాజిక అసమానతలకు, భూ దోపిడీకి, జమీందారీ శాసనానికి వ్యతిరేకంగా పోరాడారు. ఆమె ధైర్యం, పట్టుదల మనందరికీ ఆదర్శం కావాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, మేయర్ చాహత్ బాజ్ పాయ్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు సురేందర్, కుమార్ యాదవ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఐలమ్మ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ముక్తి అనేది నూరు కోట్ల జన్మల పుణ్యం

**మహాయగా కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు**





**హన్మకొండ 27 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి దేవి శరన్నవరత్ర మహోత్సవములు ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఐదవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం గంటలు 04–00లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించి అమ్మవారిని లలితా మహా త్రిపుర సుందరి గా అలంకరించడానికి ఆంగీకార ప్రార్థన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని రాజరాజేశ్వరీ (లలిత)గా అలంకరించి పూజారాధనలు జరిపారు. మంత్ర దీక్ష తీసుకొనిన సాధకుడు మంత్రానుష్టానం చేస్తుండగా అమ్మవారు ఈ సాధకుడు ధనం కోసం అనుష్టానం చేస్తున్నాడేమో ఎందుకంటే ధనమూలమిదంజగత్ అని కదా అందుకోసం సాధకుడి అనుస్తనం వల్ల ప్రసన్నమైన అమ్మవారు సాధకుడికి అమితమైన ఐశ్వర్యాన్నిస్తుంది అనడానికి సంకేతంగా నిన్న అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించారు. ఐశ్వర్యం కోసమే సాధకుడి అనుష్టానం అంటే సాధన అక్కడికి ఆగిపోతుంది. కానీ అమ్మ ఐశ్వర్యం, బీదరికం గత జన్మలో చేసుకున్న పాపపుణ్యాల ఫలితంగా వస్తుంది, పోతుంది ఇవి ఏవి శాశ్వతం కావు. నాకు ఇహలోకంలో నీపాదాల మీద అచంచలమైన భక్తి, దేహాంతంలో ముక్తి ప్రసాదించమ్మా అని సాధకుడు కోరుతాడు. ముక్తి అనేది నూరు కోట్ల జన్మల పుణ్యం ఉంటే గాని దొరకదు అని వివేక చూడామణిలో శంకరాచార్యులవారు తెలిపారు. మరి ముక్తి అనే పదం మిథ్యయేనా! అన్న శంక కలుగుతుంది. అమ్మవారిని ముద్దుస్వామి దీక్షితులు తమ కృతులలో దయాతీత మోక్షప్రదచతురే అని కీర్తించారు. దాయకు అతీతమైన ఒక మార్ధవమైన గుణంతో ఆ జగన్మాత భక్తులకు ముక్తి కూడా ప్రసాదిస్తుంది అని దీని అర్ధం. అంతేగాక పంచదాశీ, షోడశీ, మంత్ర దీక్షలు తీసుకున్న వారికి మారు జన్మ వుండదు అని శాస్త్రం చెబుతోంది. కాబట్టి దానికి సంకేతంగా ఆ మంత్రాలకు అధిష్టాన దేవతయైన రాజరాజేశ్వరీ (లలిత)గా అలంకరించడం లోని నేపథ్యం. ఈ రోజు అమ్మవారికి స్కందమాతా క్రమం మరియు బోధాయనమహర్షి ప్రోక్త నవరాత్ర కాల్పాన్ని అనుసరించి దుర్మహా క్రమంలోనూ పూజారాధనలు జరిపారు. ఉదయం పల్లకి సేవ, సాయంకాలం శేషవాహన సేవ జరిపారు. పల్లకి సేవలో అమ్మవారిని దర్శించిన భక్తులకు సమస్త భోగాలు కలుగుతాయి. శేషవాహనంపై సేవింపబడిన అమ్మవారి యోగసిద్ది కులుగుతుందని ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు అయ్యగారు తెలిపారు. శుక్రవారం లలిత పంచమి పర్వదినం సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని శ్రీ లలితా మహాయాగ కార్యక్రమలో పాల్గొన్నారు. ఆలయానికివిచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ ధర్మకర్తలు శ్రీయుతులు తలుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్ మోతుకూరి మయూరి గాండ్ల స్రవంతి, తొగరు క్రాంతి, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ మరియు ఆలయ కార్యనిర్వాహణాధికారి రామల సునీత, భద్రకాళి శేషులు ఘనంగా స్వాగతం పలికారు. పూజనంతరం మహదాశీర్వచనం జరిపి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. ఈ రోజు కార్యక్రమాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ భాస్కర్ రేవతి దంపతులు, వాగ్దేవి విద్యా సంస్థల అధినేతలు చందుపట్ల దేవేందర్ రెడ్డి–వాణిదేవి, వాహిని దేవి దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు కరణం ఫణి ప్రసాద్ కాంచన దంపతులు కామిశెట్టి ప్రకాష్ స్వాతి దంపతులు మరియు విష్ణు మర్రి ఐలయ్య దయాదేవి దంపతులు రోహిత్ అనంత్, నాగిలేటి యశ్వంత్– అపర్ణదెలిషా మరియు డాక్టర్ బి. వెంకటేశ్వర్లు–సునీత దంపతులు, డాక్టర్ బి.సనత్ కుమార్, కుమారి డాక్టర్ బి. వైష్ణవి మరియు మహా వెంకట నరసింహ సాల్వెంట్స్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేతలు కుందూరు రవీందర్ రెడ్డి సుకన్య దంపతులు భరత్ రెడ్డిలు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఉబయ దాతలకు పూజానంతరం అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు వీరా సంఖ్యలో దేవాలయానికి పోటెత్తారు. ఈరోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు. తదుపరి నవరాత్రులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేద పారాయణం మరియు మాన్యుసూక్త సహస్రావర్తన పురస్సర మారుతి యాగం, శత చండీ యాగం, మహారుద్ర యాగం, గణేశ యాగం, సుదర్శన యాగం, సౌరయాగం, మహాలక్ష్మి యాగం, దశమహావిద్య యాగం, దుర్గా యాగం, సరస్వతి యాగములు దాతలచే నిర్వహింపబడుతున్నాయి. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి. ఉదయం నుండి రాత్రి వరకు అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అశేష అన్నదానం భద్రకాళి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.

# రేషన్ డీలర్లు ఐకమత్యంగా ఉండాలి

**– రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్ – ఈనెల 28న వరంగల్ మండల రేషన్ డీలర్ల ఎన్నికలు**





**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** వరంగల్ మండలంలోని రేషన్ డీలర్లు అందరూ ఐకమత్యంగా ఉండాలని వరంగల్ జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ధారావత్ మోహన్ నాయక్ అన్నారు. శుక్రవారం నగరంలోని కొత్తవాడలోని ఇన్నర్ వీల్ క్లబ్ లో వరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం అడ హక్ కమిటీ బాధ్యులు గజ్జి గోవర్ధన్, గోపాల్ రావు, కొమురయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఖిలా వరంగల్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు భారతి రామచందర్, ప్రధాన కార్యదర్శి మంద మహేందర్, సంగెం మండల అధ్యక్షులు ఉమేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ దామోదర్, కుమారి యాదవ్ హాజరయ్యారు. అదేవిధంగా మండలంలోని సుమారు 60 మంది రేషన్ డీలర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర కమిటీ ఏ పిలుపు ఇచ్చిన దానికి సహకరిస్తామని చెప్పారు. సమస్యల పరిష్కారానికి అవసరమైతే రేషన్ షాపులు బందు చేసి పోరాటం చేయడానికి వెనుకాడబోమన్నారు. రేషన్ డీలర్లకు ఐదు నెలల నుంచి కమిషన్ ఇవ్వకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని కమిషన్ సాధించే విధంగా రాష్ట్ర కమిటీ ఏ పిలుపు ఇచ్చినా కూడా సిద్ధంగా ఉన్నట్లు జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్ వివరించారు. ఈనెల 28న ఆదివారం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రేషన్ డీలర్లు బండి లక్ష్మణ్, బసవరాజు సాంబయ్య ,లక్కర్సు రాజు, కుసుమ రాజేందర్, ఎండి షబీర్, పుల్ల కుమార్, కంది యాదగిరి, సాగర్, సురేష్, ఎండి ఇంతియాజ్, దేవరాజ్, సూరం రవీందర్, రాజ్ కుమార్, బసవరాజు రమేష్, డెక్క నరసయ్య, ఎన్ కుమారస్వామి, రాచర్ల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

**– ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**– చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే**



**నెక్కొండ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** ప్రజాస్వామ్యం, పోరాటాలకు ప్రతీక చాకలి ఐలమ్మ అని నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 137వ జయంతి సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆమె విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, దోపిడీ నుండి విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. దొరల అరాచకాలకు, రజాకారుల అకృత్యాలకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, డాక్టర్ పులి అనిల్, మండల అధ్యక్షులు బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శులు పెండ్యాల హరిప్రసాద్, కుసుమ చెన్న కేశవులు, మాదటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, ఇదునూరి సాయికృష్ణ, గరికపాటి హన్మంత్ రావు, పోలిశెట్టి భాను, అనుముల శ్రీధర్ రెడ్డి, రాచకొండ రఘు, బండి శివ, రావుల మహిపాల్ రెడ్డి, దుడిమెట్ల కొమురయ్య, దొడ్డ విజయ్, తాళ్లూరు నరసింహస్వామి, సింగం ప్రశాంత్, రావుల తిరుపతిరెడ్డి, ముద్రబోయిన శ్రీకాంత్, రామారపు శిరీష, రాము, ఈదునూరి ప్రభాకర్, కదురు, షేక్ షబ్బీర్, మహమ్మద్ అన్వర్, మొహమ్మద్ అఫ్జల్, షేక్ యాకుబ్ పాషా, పాషానేతుల సారంగపాణి, పొట్లపల్లి వీరస్వామి, తాళ్లపల్లి భాస్కర్, ఈదునూరి దిలీప్, ఉప్పిల్లపాటి రాజు, బొల్లెబోయిన సురేష్, రావుల రాజు, బానోతు వీరన్న, లావుడే రమేష్, రజక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు 2025పై ప్రీస్పైడింగ్ అధికారులకు శిక్షణ

**ఎంపీడీవో జీ.కిషన్**




**రాయపర్తి, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండగా ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం రైతు వేదిక రాయపర్తి నందు ఎంపీటీసీ /జెడ్పిటిసి/గ్రామపంచాయతీ సర్పంచ్లు 2025 రెండవ సాధారణ ఎన్నికలు రాయపర్తి కొరకు రిటర్నింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్స్ & ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలలో ఎంపీడీఓ కిషన్, ఎం ఈ ఓ శ్రీనివాస్, టిఓటిలు కృష్ణ మూర్తి, & నాగేశ్వర్ రావు. పంచాయతీ కార్యదర్శులు. వినోద్, శాంతిరాజ్, రాకేష్, మహేందర్ మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 28న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

**– సభ్యులు విధిగా హాజరు కాగలరు**

**– సంఘం అధ్యక్షులు పాకాల చంద్రశేఖర రావు**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, రంగశాయిపేట యూనిట్ ఎన్నికలు మరియు సర్వసభ్య సమావేశం ఈ నెల 28 ఆదివారం నాడు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు పాకాల చంద్రశేఖర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం స్థానిక లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేసి అనంతరం 2025–28 గాను నూతన కమిటీని ఎన్నికలు చేపట్టి ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ప్రత్యేక ఎన్నికల అధికారి మరియు జిల్లా బాధ్యులు హాజరు కానున్న ఈ కార్యక్రమానికి గౌరవ సభ్యులందరూ సకాలంలో విచ్చేసి జయప్రదం చేయాలని సంఘం అధ్యక్షులు పాకాల చంద్రశేఖర రావు కోరారు. సమావేశం అనంతరం మధ్యాహ్న భోజన వసతి కూడా ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

## ఉచిత దంత వైద్య శిబిరం



**వెంకటాపురం,సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో శుక్రవారం స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ జాతీయస్థాయి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో దంత వైద్య నిపుణులు డాక్టర్ సుజిత్ దంత సమస్యలతో బాధపడుతున్న రోగులను పరీక్షించి అవసరమైన మందులు అందజేశారు.అనంతరం వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలతో కలిసి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ వైద్యాధికారి భాస్కర్, పీహెచ్ఎన్ ఏకలక్ష్మి, హెచ్ఇఓ కోటిరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ రామలక్ష్మి, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## బానిస సంకెళ్ల విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ

**– తహసిల్దార్ ముప్పు కృష్ణ**




**నల్లబెల్లి /సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని రామాలయం వద్ద తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 130వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నల్లబెల్లి రజక సంఘం అధ్యక్షులు రాపాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా మండల తహశీల్దారు ముప్పు కృష్ణ, రజక సంఘం గౌరవాధ్యక్షులు నాగెల్లి మొగిలి, బిజెపి జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్, బీఆర్ఎస్ మండల నాయకుడు గొనెల నరహరి, తాపీ మేస్త్రి మండల అధ్యక్షుడు క్యాతం మొగిలి, గ్రామ పరిపాలన అధికారి ఆరోగ్యం పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు వీరవనిత చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల తహశీల్దారు ముప్పు కృష్ణ మాట్లాడుతూ భూమి హక్కు కోసం, బుక్తి సాధన కోసం, బానిస సంకెళ్ల విముక్తి కోసం పోరాడిన నాయకురాలు తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీరవరిత చాకలి ఐలమ్మ తెలంగాణకు గర్వకారణం అని అభివర్ణించారు. రజక సంఘం గౌరవాధ్యక్షులు నాగెల్లి మొగిలి మాట్లాడుతూ దొరల అణచివేతకు వ్యతిరేకంగా నిలబడిన, నిప్పుకణికలా మిలమిలలాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో రజక సంఘ నాయకులు వైనాల సారామల్లయ్య, వైనాల శంకరయ్య, ఆవునూరి రమేష్, ప్రధాన కార్యదర్శి వైనాల రాజు, వైనాల వర్షిత్, పద్మశాలి సంఘం నాయకుడు ఉడుత రాజు, గ్రామ నాయకులు జితేందర్, కిషోర్, రాజు, నాగవెల్లి వెంకటేశ్వర్లు, సురేష్‌తోపాటు రజకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంకెనలో ఘనంగా దేవి శరన్నవరాత్రులు


**– లక్ష్మీదేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**– ఘనంగా కుంకుమ పూజ నిర్వహన**



**పలిమెల సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** పలిమేల మండలంలోని పంకెన గ్రామంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా భక్తులు నిర్వహిస్తున్నారు. మండలంలోని పంకెన గ్రామంలో భక్తులు అమ్మవారిని ప్రతిష్టించి దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఐదవ రోజైన శుక్రవారం రోజున లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా అమ్మవారికి తీరొక్క పూలతో, నోట్ల దండలతో అమ్మవారిని అలంకరించి గ్రామంలోని మహిళా భక్తులు కుంకుమ పూజ నిర్వహించి, సుఖ సంతోషాలు ప్రసాదించాలని, సిరి సంపదలు, భోగభాగ్యాలు కలగాలని అమ్మవారి దగ్గర ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం ఏకం నిర్వహించి భక్తిశ్రద్ధలతో పాటలు పాడడం జరిగింది. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, భాస్కర్, శ్రీను, కిష్టయ్య, శంకరయ్య, రాజేష్, మహిళ భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాత



**నల్లబెల్లి /సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** నల్లబెల్లి మండల కేంద్రంలో శ్రీ వాగ్దేవి యువజన కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. మహోత్సవాల ఐదవ రోజు సందర్భంగా అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పురోహితులు కడివండి ఆచార్య గణేష్ శెర్మ, సంస్థ సభ్యులు ప్రత్యేక అలంకారాన్ని నిర్వహించారు. లక్ష్మీదేవి ప్రత్యేక పూజలతో పాటు దూపదీప నైవేద్యాలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో తిరనాగిరి వెంకటేశ్వర్లు వాణిదేవి, కోటగిరి నారాయణ శిరీష, నాగేల్లి మొగిలి లక్ష్మి, గుగ్గిళ్ళ వెంకటేశ్వర్లు సరోజన, పురం సతీష్ దంపతులు పాల్గొన్నారు. అలాగే సంస్థ గౌరవ అధ్యక్షులు సామల వీరన్న, అధ్యక్షుడు రఘుసాల ప్రదీప్, ప్రధాన కార్యదర్శి ఉడుత నవీన్, భక్తులు గాజుల ప్రభాకర్, ఉడుత దినేష్ అమ్మవారి మాల ధారణ చేశారు.సంస్థ సభ్యులు తరుణ్, విక్కీ, సుజిత్, విష్ణు, భాస్కర్, చారి, రంజిత్ తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మహాలక్ష్మి దేవి అమ్మవారిని, దర్శించుకున్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన కీర్తి రెడ్డి

భువనగిరి,సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):



భువనగిరి పట్టణంలోని 15వ వార్డు అర్బన్,కాలనీ లో నివాసం ఉ ఒడే ఎండి,అఫ్సర్ గత కొన్ని,రోజుల నుండి అనారో గ్యంతో బాధపడుతూ మరణించారు.వారి పార్థివ దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించి వారి,కుటుంబానికి 4000/-రూ ఆర్థిక సహాయం అందజేసిన కుంభం కీర్తి రెడ్డి యువసేన యాదాద్రి జిల్లా అధ్యక్షులు వస్తుపుల సాయి కిరణ్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ లో వారి కుటుంబానికి అండగా ఉ ంటానని,ఎటువంటి ఆపద వచ్చిన తనను సంప్రదిం చాలని కోరారు.ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఐదోవరోజు..

### మహాలక్ష్మీ అవతారంగా అమ్మవారి దర్శనం

### – భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన పూజలు

గుండాల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):

గుండాల మండల కేంద్రంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శు





క్రవారం శ్రీ దుర్గా భవాని కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి అమ్మవారికి మహాలక్ష్మి అవతారంలో అలంకరణ చేశారు అనంతరం కుంకుమార్చన పూజ కార్యక్రమాన్ని మహిళలంతా నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన దైవ కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారి దయతో ప్రజలందరూ అస్టఐశ్వర్యాలతోతులాగతుగుతూ, ఆయురా రోగ్యాలతో ఉండాలని పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కిశోర్ కుమార్

తుంగతుర్తి, సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి):

తుంగతుర్తి మండల కేంద్రంలో మరణించిన మృతుల కుటుంబాలను శు క్రవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు.



తెలంగాణ రాష్ట్ర సిఈవో %డ% డిప్యూటీ సీఈవో ల సంఘం అధ్యక్షుడు బచ్చు రాఘవేంద్ర రావు తండ్రి తిరుమల రావు, ఐ న్యూస్ మీడియా రిపోర్టర్ అండెం సైదులు తండ్రి వెంకటయ్య ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ వారి వారి ఇళ్లకు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో కలిసి వెళ్లి చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, నాగారం మండల అధ్యక్షుడు, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, దొంగరి శ్రీను,తునికి సాయిలు, గాజుల యాదగిరి, గుండగాని దుర్గయ్య, గోపగాని రమేష్ గౌడ్, శ్రీనివాస్,కడారి దాసు, తడకమల్ల రవికుమార్, వీరోజి, గోపగాని వెంకన్న తదితరులు ఉన్నారు.

### ఇక్కడ 7 రోజుల్లోనే సద్దుల బతుకమ్మ.. ఎందుకు జరుపుకుంటారో

# మీకు తెలుసా..?



గుండాల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి):

ఏడు రోజుల్లోనే సద్దుల బతుకమ్మ పండగ ఎందుకు జరుపుకుంటారు. ఆ ఊరు ఎక్కడ? యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల

**ఎక్కడైనా సద్దుల బతుకమ్మ తొమ్మిది రోజులలో జరుపుకుంటారు అయితే ఓ ప్రాంతంలో ఏడు రోజుల్లోనే బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతూ ఉంటాయి. ఏంటి ఆ ప్రాంతం.. ఏడు రోజుల్లోనే సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి గల కారణాలు ఏంటనే అంశాలపై "ప్రజా జ్యోతి" ప్రత్యేక కథను మీకోసం అందించే ప్రయత్నం చేస్తుంది.**

కేంద్రంలో ఏడు రోజుల్లోనే సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో ఈ పండగ 7 రోజుల్లోనే జరుపుకోవడానికి గల కారణాలను గుండాల మండల కేంద్రానికి చెందిన పురోహితులు "శ్రీనివాస్ శర్మ" ప్రజా జ్యోతి తో మాట్లాడుతూ.. పూర్వం ఈ గ్రామంలో అన్ని గ్రామాలతో పాటు తొమ్మిది రోజులు సద్దుల బతుకమ్మ నిర్వహించారట. బతుకమ్మను ఆడుకోవడానికి మహిళలు అందరు వెళ్లి తిరిగి వచ్చేసరికి గ్రామంలో అనేకమైన అవాంఛనీయమైన సంఘటనలు జరిగి గ్రామం అంత "అగ్నికి ఆహుతి" అయి అనేకమైనవంటి ప్రాణ నష్టము,ఆస్తి నష్టం జరగడం వల్ల ఆనాటి పరిస్థితులను బట్టి గ్రామ ప్రముఖులు గ్రామ ప్రజలు అందరూ నిర్ణయించి ఏడవ రోజు నిర్వహించడం మొదలుపెట్టారు తర్వాత కొంతకాలానికి తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మను నిర్వహించడానికి ప్రయత్నిస్తే తిరిగి అదే సంఘటన "పునరావృతము"అయింది. ఆసంఘటన చూసినవంటి వారు. తిరిగి ఏడు రోజుల సద్దుల బతుకమ్మను నిర్వహిస్తూ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ



ఆనాటి నుండి ఈనాటి వరకు గుండాల గ్రామంలో ఏడోవ రోజు సద్దుల బతుకమ్మను నిర్వహిస్తూ వస్తున్నారు అప్పటినుండి ఈనాటివరకు కూడా గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటున్నారు ఈ ఆనవాయితీని మార్చాలనే ఆలోచన ఎవరికి రాలేదు. ఈ నేపథ్యం లోనే సద్దుల బతుకమ్మ మిగతా ప్రాంతాలతో పోలిస్తే గుండాలలో ఏడు రోజులోనే జరుపుకుంటున్నామని ఇక్కడి మహిళామణులు, ఆడపడుచులు చెబుతున్నారు. ఈ గ్రామంలోని కోడలు ఈ గ్రామంలో సద్దుల బతుకమ్మ ఆడుకొని తమ పుట్టినింటికి వెళ్లి సద్దుల బతుకమ్మ ఆడుకోవడానికి వెసులుబాటు ఉంది. ఏడోవ రోజు సద్దుల బతుకమ్మను చూడడానికి వివిధ గ్రామాల నుండి ప్రజలు వివిధ పార్టీల నాయకులు మహిళలు చూడడము ఈ కార్యక్రమంలో సంతోషంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం జయప్రదం చేస్తూ "గౌరీ దేవి" అనుగ్రహంతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంటున్నారు మరియు ఈ గ్రామంతో పాటు మరో రెండు మండలాలు జనగాం జిల్లాలోని పెద్దమడూరు, కోలుకొండ గ్రామాలలో కూడా ఏడవ రోజు సద్దుల బతుకమ్మ నిర్వహించుకుంటారు. నిమజ్జనం చేసిన తర్వాత వాయనాలు ఇచ్చిపుచ్చుకొని.. తమ తమ ఇండ్లకు బయలుదేరుతారు. సాంప్రదాయ దుస్తులలో ఆడపడుచులందరూ ప్రత్యేక



ఆకర్షణగా కనువిందు చేస్తున్నారు..

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు

### తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధీరవనిత చాకలి ఐలమ్మ

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):

తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి ని పురస్కరించుకొని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నల్గొండ జిల్లా కేంద్రంలో నాగర్జున సాగర్ రోడ్ లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో చాకలి ఐలమ్మ కీలక పాత్ర పోషించారని, ఆనాటి దేశ్ ముఖ్ లపై తిరుగుబాటు చేసి భూ పోరాటానికి నాంది పలికారని, తెలంగాణ ఉద్యమంలో చాకలి ఐలమ్మ పాత్ర ఎంతో ఉందని, రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26 న



అధికారికంగా నిర్వహిస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఇంచార్జి బీసీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, బీసీ సంఘాల ప్రతినిధులు కొండూరు సత్యనారాయణ, రామరాజు, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## మహాలక్ష్మి దేవిగా అమ్మవారి దర్శనం

### కరెన్సీ నోట్లతో అలంకరణ, విశేషంగా సామూహిక కుంకుమార్చనలు

చిట్యాల సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):

నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల కనకదుర్గమ్మ ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఐదవ రోజు శుక్రవారం ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారు మహాలక్ష్మిదేవిగా, గులాబీ రంగు వస్త్రంలో భక్తులకు దర్శనమిచ్చారు. చక్కెర పొంగలిని నైవేద్యంగా



సమర్పించారు. కరెన్సీ నోట్లతో అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. మహిళలు విశేషంగా సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, సహా అర్చకులు దుర్గేష్ శర్మ, గోవింద్ శర్మ, శుభం, సూరజ్, సేవకులు రేగొండ వేణుమాధవ్, రుద్రారపు జ్యోతి, దేవి, తడక కృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రోడ్లకు మహార్దశ..

### కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

మోతె సెప్టెంబర్( ప్రజా జ్యోతి ) 26

కాంగ్రెస్ ప్రభుత్వం అనే రోడ్లకు



మహర్దశ వచ్చిందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శు క్రవారం మండల పరిధిలోని అన్నారిగూడెం లో గ్రామ నుండి కరక్కయలగూడెం వరకు వెళ్ళే బిటి రోడ్డు కు 2 కోట్ల 30 లక్షలతో రోడ్డు నిర్మాణానికి కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశామని మండలాన్ని అభివృద్ధి చేయడమే నా యొక్క లక్ష్యం అని మోతె మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. అన్నారుగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకటనారాయణ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఉర్లుగొండ నుండి నాయకన్ గూడెం వెళ్లే ప్రధాన రహదారిని కూడా విస్తరించి నూతనంగా నిర్మించాలని. ఎమ్మెల్యే ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోతె మండల పార్టీ అధ్యక్షులు కిసర సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు మైనంపాటి గురవారెడ్డి, మాజీ జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు, కిసాన్ సేల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, మీక్కిలి నేని పురుషోత్తమరావు, డాక్టర్ మల్లికార్జున రావు, మొక్క వెంకన్న, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

నాంపల్లి,సెప్టెంబర్,26(ప్రజాజ్యోతి):

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్



గంధ%శీ% మోహన్ రావు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ డైరెక్టర్ కృష్ణా ఆదిత్య ఆదేశాల మేరకు శుక్రవారం కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... విద్యార్థుల అభ్యున్నతి కోసం తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచి నాణ్యమైన విద్య అందించేందుకు ఈ ఏడాది నుంచి ముఖ గుర్తింపు హాజరు (ఎఫ్ఆర్ఎస్ )అమల్లోకి వచ్చిందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులు వివిధ రకాల పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఆన్లైన్ పాఠాలను సైతం అందుబాటులో తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు, ఉపకార వేతనాలను అందిస్తుందన్నారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తమ విలువైన సూచనలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ గాలెంక ఇందిర, కళాశాల అధ్యాపకులు.. శిరీష, బ్రహ్మాచారి, మహేశ్వర్ రెడ్డి, లోకేష్, మధుసూదన్ ,సృజన్ కుమార్ ,రజియా బేగం, నరసింహ, శివ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలను నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.. విద్యార్థులు అధ్యాపకులు రంగురంగులపువ్వులను ఒక్కొక్కటిగా పేర్చి అందమైన బతుకమ్మలను అలంకరించారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు , అధ్యాపకులు చప్పట్లతో బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసి అలరించారు.

## వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు

### కోదాడ డివిజన్ షీ టీమ్స్ ఎస్సై మల్లేష్

కోదాడ టౌన్,సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):

మహిళలను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ డివిజన్ షీ టీమ్స్ ఎస్సై మల్లేష్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో రద్దీగా ఉన్న ప్రాంతాలు, కళాశాలలు, నిర్మానుష ప్రాంతాలలో షీ టీం బృందాలు నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాయని తెలిపారు. దీనిలో




భాగంగా పట్టణంలో రద్దీగా ఉన్న ప్రాంతాలు ఖమ్మం రోడ్డులో నిగా ఉ ంచి అనవసరంగా రోడ్ల వెంట తిరుగుతున్న యువకులకు సత్ప్రవర్తన పట్ల, బాధ్యత పట్ల, ఉన్నత చదువుల పట్ల అవగాహన కల్పించడం జరిగినది. కోదాడ పట్టణంలో ముగ్గురు యువకులను షీ టీమ్స్ బృందం అదుపులోకి తీసుకొని వారిని షీ టీం కార్యాలయం వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎవరైనా ఆకతాయి పనులకు పాల్పడుతూ మహిళల, బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిని ఇబ్బందులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ అధ్వర్యంలో కోదాడ డివిజన్ షీ టీం పటిష్టంగా పనిచేస్తుందని ఎస్ఐ అన్నారు.తల్లిదండ్రులు పిల్లల నడవడిక పట్ల శ్రద్ధ వహించాలని ఆవరగా తిరిగితే అలాంటి వారిని మందలించి మంచి మార్గంలో నడిచేలా చూడాలని తల్లిదండ్రులను ఈ సందర్భంగా ఎస్సై కోరారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ కవిత, కానిస్టేబుళ్లు సాయి జ్యోతి, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంత ఇంటి కళ నెరవేర్చిన ప్రభుత్వం

- అంకాపూర్‌లో డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ - లబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించిన ఎమ్మెల్యేలు, కలెక్టర్







ఆర్మూర్,సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో రెండు పడక గదుల ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి, 92 మంది అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపు పత్రాలను అందజేశారు. పండుగ వాతావరణం నడుమ శాస్త్రోక్తంగా పూజలు జరిపించి, లబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించారు. సుదీర్ఘ కాలం నుండి వేచి చూస్తున్న డబుల్ బెడ్రూం ఇంటి కల సాకారం కావడంతో లబ్ధిదారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఆదర్శ గ్రామం అంకాపూర్ నుండి డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి పేద కుటుంబం సొంతింటి కల నెరవేర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తోందని, రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేస్తోందని తెలిపారు. ఆధునిక వ్యవసాయంలో ఆదర్శంగా నిలుస్తున్న అంకాపూర్ గ్రామ రైతులు, మరింత ప్రగతి సాధించేలా చొరవ చూపాలన్నారు. అధిక దిగుబడి, నాణ్యమైన పంట ఉత్పత్తులు సాధించేలా ఈ ప్రాంత రైతాంగానికి ప్రభుత్వ పరంగా అవసరమైన తోడ్పాటును అందించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. జిల్లా రైతులు కూడా సాంప్రదాయంగా వస్తున్న వరి సాగుకే పరిమితం కాకుండా, పంట మార్పిడి పద్ధతులను పాటించాలని, నూతన వంగడాల దిశగా దృష్టిని కేంద్రీకరిస్తూ అంకాపూర్ కు మరింత వన్నె తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అంకాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, తన స్వగ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ కోసం ప్రత్యేక చొరవ చూపడం జరిగిందని అన్నారు. అర్హులైన మిగతా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఇంకనూ ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే వారికి కూడా తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్నారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో రెండు పడక గదుల ఇళ్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. అంకాపూర్ తరహాలోనే జిల్లాలోని మిగిలిన అన్ని సెగ్మెంట్లలో అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేస్తామన్నారు. వీటి విషయంలో ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిందని అన్నారు. పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్లతో పాటు అక్కడక్కడా వివిధ దశలలో నిర్మాణ పనులు పెండింగ్ లో ఉన్న రెండు పడక గదుల ఇళ్లను కూడా అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. పెండింగ్ నిర్మాణ పనులను లబ్ధిదారుల ఆధ్వర్యంలోనే పూర్తి చేసుకునేందుకు వెసులుబాటు కల్పిస్తూ, అందుకు అయ్యే వ్యయాన్ని నేరుగా లబ్దిదారులకే అందించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి కూడా ఆయా నిర్మాణ దశలను అనుసరిస్తూ వెంటదివెంట బిల్లులను చెల్లిస్తున్నామని, వారం రోజుల వ్యవధిలోనే లబ్దిదారుల ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయని గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి సొంతింటి కలను సాకారం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ సందర్భంగా అంకాపూర్ గ్రామంలో బీ.టీ రోడ్డు నిర్మాణం పనులకు ఎమ్మెల్యేలు, కలెక్టర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, హౌసింగ్ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పవన్ కుమార్, డీ.ఈ నివర్తి, ఆర్మూర్ ఎంపీడీఓ శివాజీ, తహసీల్దార్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



మోర్తాడ్ సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి). మోర్తాడ్ మండల కేంద్రంలోని దళిత సంఘం అంబెడ్కర్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ 130వ జయంతి దళిత సంఘం అంబేద్కర్ సంఘం కార్యవర్గ సభ్యులు శుక్రవారం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భూస్వాములకు వ్యతిరేకంగా దేశముఖలతో విరోచకంగా పోరాడిన సాయిధర పోరాట యోధురాలు భూమికోసం ముక్తి కోసం ఆ మహనీయులసి పోరాటం త్యాగం మరువలేనిదని నిజమైన తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ అధ్యక్షులు ఎం రాజారాం ఉపాధ్యక్షులు యం గంగాధర్ దశరథ్ మరియు ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ సెవెన్ హిల్స్ హాస్పిటల్‌కు అచీవ్‌మెంట్ అవార్డు

- చేసిన సేవకు ఫలితం డా ప్రవీణ్ రెడ్డి






బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) ధనార్జనే ధ్యేయంగా వెలుస్తున్న హాస్పిటల్స్ రోగులకు మంచి చికిత్స చేయాలనే ఆలోచన వదిలేసి డబ్బే ప్రధానం అనుకొని పోటీ పడుతున్న ఈ రోజుల్లో... కష్టపడి చదివి ఎం బి బి ఎస్, పట్టా లు పుచ్చుకొని ప్రజలకు మంచి వైద్యా సేవలు అందించాలనే ఉద్దేశంతో..కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో పేద మరియు గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ విశేష గుర్తింపు పొందిన( సెవెన్ హిల్స్) మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ మరో ఘనత సాధించింది. ఈ హాస్పిటల్‌కు ప్రతిష్ఠాత్మకమైన జీ తెలుగు అచీవ్‌మెంట్ అవార్డు ఇటీవల ప్రదానం చేయబడింది. ఈ అవార్డును హాస్పిటల్ తరఫున డా. వాగ్దేవి మరియు డా. దివ్య భవాని స్వీకరించారు. తమ హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలను గుర్తించిన ఈ అవార్డు తమకు మరింత ప్రేరణనిచ్చిందని వారు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రోగులకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సదుపాయాలను అందించడం తమ లక్ష్యమని తెలిపారు.హాస్పిటల్ మేనేజ్మెంట్ మాట్లాడుతూ %-% “ప్రజల ఆశీర్వాదాలు, వారి విశ్వాసమే మా బలం. అని ఈ అవార్డుతో మేము మరింత సేవ చేయడానికి సంకల్పం బలపరచుకున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలను అందించడానికి మా కృషి కొనసాగుతుందనీ వివరించారు.ప్రస్తుతం బాన్స్వాడలోనే కాకుండా పరిసర గ్రామాలకు కూడా ఈ హాస్పిటల్ ఆధునిక వైద్య సేవలను అందిస్తోంది. ప్రజలకు దగ్గరగా, అందుబాటులో ఉండే వైద్య సేవలతో ఈ హాస్పిటల్ పేరు ప్రతిష్టలు గడిస్తోందన్నారు. హాస్పిటల్ యాజమాన్యం ఈ గుర్తింపువల్ల మా లక్ష్యాన్ని మరింత ధైర్యనిచిందని. గ్రామీణ ప్రాంతాల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలు తక్కువ ధరలో అందించడమే మా ముఖ్య లక్ష్యం” అని వెల్లడించింది. ప్రస్తుతం, బాన్స్వాడలో మాత్రమే కాదు, పరిసర గ్రామాల ప్రజలకు కూడా ఆహ్లాదకరమైన మరియు ఆధునిక వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్,7 హిల్స్ అని ప్రజల మధ్య విశ్వసనీయమైన పేరు సంపాదించుకుంటోంది. ఈ అవార్డు, హాస్పిటల్ను మరింత ముందుకు తీసుకు పోవడానికి నూతన శక్తిని అందించిందనీ హాస్పిటల్ సిబ్బంది తెలిపారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు





కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 26. (ప్రజాజ్యోతి) చిట్యాల చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, మాట్లాడుతూ %“చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక. ఆమె బానిసత్వాన్ని బద్దలుకొట్టి సమాజానికి చైతన్యం అందించిన వీరనారి” అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి, ఆర్.ఐలు నవీన్, కృష్ణ, పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## మోర్తాడ్‌లో ఈరవత్రి అనిల్ పుట్టినరోజు వేడుకలు



మోర్తాడ్ సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి) మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో టీజీఎండీసీ చైర్మన్ ఈరవత్రిఅనిల్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు టీజీఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ నిండు నూరేళ్లుఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు.రానున్న రోజుల్లోమరిన్ని ఉన్నంత పదములను చేపట్టాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ గోపి సీనియర్ కాంగ్రెస్ నాయకులు లడ్డు గంగాధర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పుప్పాల అశోక్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మనోజ్ ఏఎంసి డైరెక్టర్లు మహిపాల్ నవీద్ మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు మెంబర్ నసీర్ శెట్టిపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ సుంకెట్ గ్రామ అధ్యక్షుడు గంగాధర్ తిమ్మాపూర్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కుంట శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చోక్కాయి గంగారెడ్డి శ్రీధర్ ఎస్టి సెల్ మండల్ అధ్యక్షుడు సుదీర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ నాగభూషణం లక్షల గంగారెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాల నిర్వహణలో ఫ్రైడే డ్రైడే





క్కనూరు,సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) బిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, స్వస్తినారీ స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమంలో భాగంగా, మండలంలోని ఉపకేంద్రాలలో స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమాన్ని వైద్యాధికారి యామిమా ఆధ్వర్యంలో, రామేశ్వర్పల్లి, ఇస్సన్నపల్లి, కాచాపూర్ మండలంలోని పల్లె దావకానాలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసర మున్నవారికి వందల పంపిణీతో పాటు, సీజనల్ వ్యాధుల పట్ల రపిడ్ టెస్టుల నిర్వహణ కూడా చేశారు.అదేవిధంగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ఇండ్లలో నీటి నిల్వలు లేకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచనలు చేశారు.వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కాచిచల్లార్చిన నీటిని తాగాలని, వేడిఆహార పదార్థాలను భుజించాలని, దోమల నివారణ చర్యలు తీసుకుని దోమల పుట్టకుండా, కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ పర్యవేక్షించి తగు జాగ్రత్తలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అమిత, పూజ, ప్రశాంత్ మరియు ఏఎన్ఎంలు శ్యామల, మాధవి, యశోద, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన బీజేపీ మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ



ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్,26 ఇందల్వాయి మండల కేంద్రంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన సున్నం నరేష్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందారు. విషయం తెలుసుకున్న నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ స్పందించి సున్నం నరేష్ కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ కింద 60 వేల రూపాయల మంజూరు చేయించారు. పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్,జిల్లా అధ్యక్షులు,నిజామాబాద్ రూరల్ ఇన్చార్జి కులచారి దినేష్ కుమార్ ఆదేశాలతో శుక్రవారం బాధిత కుటుంబానికి 60,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును పార్టీ మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ అందజేశారు. అనంతరం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు లోలం సత్యనారాయణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అంటేనే కార్యకర్తలను,పేద కుటుంబాలను ఆదుకోవడమే తమ పార్టీ లక్ష్యమని అన్నారు. బడుగు, బలహీన వర్గాలను,పేదలను ఆదుకోవడంలో భారతీయ జనతా పార్టీ ముందుంటుందన్నారు. భారతీయ జనతా పార్టీని నమ్ముకొని పనిచేసిన కార్యకర్తలను కనురెప్పల్లో కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ, గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ ద్వారా 157 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ

- బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి పోగొట్టుకున్న మొబైల్ పొందవచ్చు
- జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర, వెల్లడి






కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 26. (ప్రజాజ్యోతి) జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరికి గురైన 157 మొబైల్ ఫోన్లను ( సుమారు 25 లక్షల విలువగల) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. .. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. మొబైల్ పోయిన లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ కు వెళ్ళి దరఖాస్తు ఇవ్వాలి మరియు సిమ్ కార్డ్ బ్లాక్ చేసి అదే నంబరు గల కొత్త సిమ్ తీసుకోవాలి. తద్వారా పోయిన మొబైల్ ఫోన్ల ఐఎంఈఐ వివరాలు సిఈఐఆర్ వెబ్సైట్ లో బ్లాక్ చేయడం వలన పోగొట్టుకున్న మొబైల్ సులబంగా దొరికే అవకాశం ఉన్నది. జిల్లా పోలీసు కార్యాలయములో పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ఎస్ఐ (బాలరాజు), 06 మంది కానిస్టేబుల్స్ తో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. గత (7) రోజులలో ఈ టీం అధికారులు 157 ఫోన్ లను రికవరీ చేయడం మరియు ఇప్పటి వరకు ఈ టీం అధికారులు 938 ఫోన్ లను రికవరీ చేయడం జరిగింది. సిఈఐఆర్ పోర్టల్ ప్రారంభం నుండి ఇప్పటి వరకు 3862 ఫోన్ లను రికవరీ చేయడం మరియు బాధితులకు అందజెయడం జరిగింది. ఈ సందర్భంగా 157మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సభ్యులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది. ఇప్పటి వరకు రికవరీ చేసిన ఫోన్ల వివరాలను బాధితులకు తెలిజేయడం జరుగుతుంది.

## ఘనంగా నిర్వహించిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతి



ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్, 26 ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ఐలమ్మ ప్రతీక అన్నారు.సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, జితేందర్, గ్రామస్తులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరు నవీన్ గౌడ్ మాట్లాడుతూ ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు చాకలి ఐలమ్మ ప్రతీక అన్నారు.భూమి కోసం,భుక్తి కోసం తిరుగుబాటు చేసి నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం, త్యాగం చిరస్మరణీయమన్నారు. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టి తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాట పటిమ కనబరిచి కీలకంగా వ్యవహరించాన్నారు. చాకలి ఐలమ్మ పట్టుదలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆడబిడ్డలు ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మున్నూరు కాపు సంఘం గ్రామశాఖ అధ్యక్షులు బైరి రవి,లోకాని గంగారం చాకలి సాయిలు,దేవరి శ్రీకాంత్, జితేందర్, మీసాల గంగాధర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నాం




మోర్తాడ్ సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి) మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నారని నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ అన్నారు. శుక్రవారం మోర్తాడ్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో తల్లితండ్రుల టీచర్స్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యోగా ధ్యానం లాంటి అనేక కార్యక్రమాలను మా కళాశాలలో నేర్పిస్తున్నామని వివరించారు. కళాశాల మొత్తం సి సి కెమెరా పర్యవేక్షణ లో ఉందని మీ పిల్లలను మా పిల్లలుగా కంటికి రెప్పలా కాపాడుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

- వ్యవసాయ అధికారి స్రవంతి



మనోహరాబాద్, సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి ) మండలంలోని వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి స్రవంతి, అన్నారు. శుక్రవారం స్రవంతి మాట్లాడుతూ మండలంలో గ్రామాలకు ట్రాక్టర్లు నడిపే వ్యవసాయదారులకు సబ్సిడీ పనిముట్లు ప్రభుత్వం ఇవ్వనున్నట్లు వీటి కోసం దరఖాస్తు చేసుకోవాలి. వీటితోపాటు పాస్ ఫోటో సైజ్ ఫోటో పట్టా పాస్ బుక్ జిరాక్స్, దరఖాస్తు ఫారం తోటి మండల వ్యవసాయ కార్యాలయంలో సమర్పించాలని మండల వ్యవసాయ అధికారి స్రవంతి తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న నెల రోజు లోపల ట్రాక్టర్ పనిముట్లు రోటవేటర్, కల్టివేటర్, కేజీ విల్, ఇతర పరికరాలు ప్రభుత్వం ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.

### వీరనారి చాకలి ఐలమ్మ

# చరిత్ర భావితరాలకు స్ఫూర్తిదాయకం

- జిల్లా కలెక్టర్రాహుల్ రాజ్
- జిల్లాలో ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు





మెదక్ (ప్రజాజ్యోతి),26 సెప్టెంబర్ జిల్లా కేంద్రంలో వెల్కం బోర్డు ఆవరణలో, కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగిన చాకలి ఐలమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతి 130 వ జయంతి వేడుకలను మెదక్ వెల్కం బోర్డు , కలెక్టరేట్ కార్యాలయంలోఘనంగా నిర్వహించారు. వివిధ రజక సంఘాల నాయకులతో కలిసి మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ఉన్న మహనీయుల జయంతులను ప్రభుత్వం వైభవంగా నిర్వహిస్తుందని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా చాకలి ఐలమ్మను స్మరించుకున్నామని గుర్తు చేశారు. నిజాం కు, జమీందారులకు, జాగిర్దారులకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా ఆమె పోరాటం చేసిందని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల వారి పక్షాన నిలబడుతూ భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిందన్నారు. దానివల్లనే భారత ప్రభుత్వం కొన్ని భూ సంస్కరణలు తెచ్చి భూమి కూడా పంపిణీ చేసిందన్నారు. ఇప్పుడున్న భావితరాలు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, వివిధ రజక సంఘ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో స్వచ్ఛంద సంస్థలకు పాల్గొనాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపు



మెదక్ (ప్రజాజ్యోతి )26 సెప్టెంబర్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రారంభించిన వినూత్న పథకం "యాత్ర దానం ద్వారా సామాజిక సేవలో పాల్గొనాలని స్వచ్ఛంద సంస్థలకు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్ లో ఆర్టీసీ డిఎం సురేఖ, ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి యాత్ర దానం కరపత్రాలను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ బస్సు యాత్ర దానం చేయడానికి వినూత్న పథకం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వివిధ సంఘాలు, స్వంత్చంధ సంస్థలు, వ్యక్తులు, కుటుంబాలు, ఎన్ ఆర్ వోలు, వెబ్ జి, ఓ లు, యూత్ ఆర్గనైజేషన్స్, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు స్పాన్సర్ షిప్ చేసి అనాధలకు వృద్ధాశ్రమాలకు, ప్రభుత్వ పాఠశాలలకు, పేద విద్యార్థులకు, పేద వారికి అన్న దానం, వస్త్ర దానం, విద్యా దానం చేస్తూ తమ ' ఉదారతను చాటుతున్న ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మా బస్సు ద్వారా " యాత్ర దానం" చేయటానికి ఆర్.టి.సి. సంస్థ వారు ఒక వినూత్న పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకంలో సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆర్టీసీ డిఎం సురేఖ మాట్లాడుతూ పుట్టిన రోజులు, పెళ్ళి రోజులు, ఇతర శుభకార్యాలు, కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం ఆర్ టిసి సంస్థ యాత్ర దానం పథకం సహాయ సహకారాలు అందించిన ద్వారా ఎంతో మంది పేదవారికి పుణ్య క్షేత్రాలు పర్యాటక ప్రాంతాలు, విహార విజ్ఞాన యాత్రలు, ఇతర దర్శనీయ స్థలాలు చూపించే మంచి అవకాశం కల్పించడం జరుగుతుందని చెప్పారు. యాత్ర దానం చేయవలసిన వారు మీరు ఇవాలనుకున్నా యాత్ర వివరాలను తెలియపరుస్తూ సంస్థకు విరాళం అందజేసినట్లైతే సురక్షితమైన బస్సు సదుపాయాన్ని కల్పించటానికి మెదక్ మరియు నర్సాపూర్ డిపో సిబ్బంది అందుబాటులో ఉంటారని యాత్ర దానం చేయవలసిన వారు వారు మెదక్ డిపోలో నర్సాపూర్ 9959226268, 7780 77 5815, 81422-522-82 డిపోల 9491634420, 9701724155 నంబర్లను సంప్రదించవచ్చు. అని వివరించారు.

# వనదుర్గ మాతా ఆశీస్సులతో మెదక్ జిల్లా సుభిక్షంగా ఉంది

- మెదక్ జిల్లా ప్రజలకు దసరా నవరాత్రి శుభాకాంక్షలు
- తెలంగాణలోనే అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్యం క్షేత్రం ఏడుపాయల
- అమ్మవారి సేవలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులు
- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి నిర్వాహకులు, అర్చకులు








మెదక్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 26: ఏడుపాయల దుర్గ భవాని అమ్మవారి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా దర్శించుకు న్నారు. ఆలయ కమిటీ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ వనదుర్గ భవాని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందించి అమ్మవారి ఆశీర్వాదం కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడుపాయల వనదుర్గ భవాని మాత అమ్మవారి ఆలయంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని , భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో దర్శనానికి విచ్చేస్తున్నారన్నారు. భారీ వర్షాలు వరదలు తాకిడి వలన ఆలయ గర్భగుడి వరద తాకిడిలోనే ఉందని ఉత్సవ విగ్రహాలకే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని చెప్పారు. తొమ్మిది రోజులు అమ్మవారు వివిధ అవతారాలు భక్తులకు దర్శనమిస్తారని భక్తులు కోరికలు అమ్మవారి మొరపెట్టుకుంటారన్నారు. అధిక వర్షాలు వరదల వలన వరద ఉధృతి భాగ ప్రవహిస్తుందని భక్తులు ఎవరు అత్యుత్సాహం ప్రదర్శించి నీటి ప్రవాహానికి దగ్గరగా వెళ్లి అపాయాలకు గురి కావద్దని సూచించారు. పోలీస్, ఎండోమెంట్ రెవిన్యూ పంచాయతీరాజ్ అన్ని శాఖల సలహాలు సూచనలు పాటిస్తూ భక్తులందరూ సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు. మరొకసారి రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లాలో ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు సూర్య శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామనికి వీధి లైట్లు అందజేత

- మాజీ సర్పంచ్ కుర్మ శేకులు యాదవ్



కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్26 బతుకమ్మ దసరా పండగల నేపథ్యంలో గ్రామంలో వీధిలైట్లు లేక చీకటి కమ్ముకోవడంతో గ్రామ మాజీ సర్పంచ్ శేకులు గ్రామానికి వీధిలైట్లను సొంత డబ్బులతో శుక్రవారం వీధిలైట్లను గ్రామ కార్యదర్శి సలీం గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శేకులు కు గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు .తెలిపారు ఈ సందర్భంగా కేకులు మాట్లాడుతూ తాను సర్పంచిగా ఉన్న పదవీకాలంలో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేశానన్నారు. అలాగే నేడు పదవిలో లేకున్నా గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని వీధి దీపాలు లేక ముందస్తు పండగలను దృష్టిలో ఉంచుకొని వీధిలైట్లను అందజేయడం జరిగిందన్నారు. గ్రామానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్ కుమార్, రాజేశ్వరరావు, సత్య గౌడ్, కుర్మ పోచయ్య, శ్రీనివాస్, నర్సింలు, ప్రభాకర్, మహిపాల్, శ్రీశైలం, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తం: ఎస్సై మహేష్



సిర్గాపూర్ సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై మహేష్ స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం నాడు మాట్లాడుతూ...రానున్న 48 గంటలు భారీ వర్షాల దృష్ట్యా జిల్లాకు ఎల్లో అలర్ట్. లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు. పొంగిపోర్లే వాగులు, వంకలను చూడటానికి వెళ్లకూడదు, దాటడానికి ప్రయత్నించకూడదన్నారు. అత్యవసర సమయంలో డైల్ 100 (లేదా) లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు జాగ్రత్త పాటించాలి. లోతట్టు ప్రాంతాలల్లో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు. ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లరాదు. రైతులు పొలాలల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్త వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాక కూడదన్నారు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లరాదన్నారు. వాగులు వంకలు బ్రిడ్జిలపై నుండి పొంగి, పొరలే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదన్నారు. పాడైన పాత (శితిలావస్థ) భవనాల కింద ఉన్న భవనాల ప్రక్కన నివాసం ఉండరాదని ఎస్సై మహేష్ అన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



టేక్మాల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 26: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని బొడ్మట్ పల్లి చౌరస్తాలో గ్రామ రజక సంఘం అధ్యక్షులు చీలపల్లి గంగయ్య ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రజక సంఘం అధ్యక్షులు చీలపల్లి రవిశంకర్ మాట్లాడుతూ.. రజాకార్ల నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. భూమికోసం భుక్తి కోసం ,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ నిజాం నవాబుకు, ఆయన తొత్తులైన భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తన ఇల్లునే కార్యాలయంగా మార్చిందామే ఇటువంటి ధైర్యశాలి మన తెలంగాణ రాష్ట్రంలో జన్మించడం రాష్ట్రానికి గొప్ప గర్వకారణమని అన్నారు. అనంతరం పండ్లు స్వీట్లు పెట్టారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల నర్సప్ప, దూదేకుల షాపోద్దిన్, బేగరి దామోదర్, కంకర భరత్ భూషణ్, గజ్జాడ సంగమేశ్వర్ రెడ్డి, ముద్దపురం వీరప్ప,ఘటంగారి ఈశ్వరప్ప, ఆకుల పాపయ్య, భవాని అంజయ్య ముద్దాపురం రవి, కలాలి నాగరాజు గౌడ్, మంగలి యాదగిరి , జమీర్,అందోల్ హన్మంత్,కంకర మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి


- సామాజిక సేవకుడు చిక్కుడు స్వామి
- తుక్కాపూర్ గ్రామ పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందించిన స్వామి



తొగుట సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి): నిత్యం గ్రామంలో పరిశుభ్రతను పాటించడానికి పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని సామాజిక సేవకుడు చిక్కుడు స్వామి కొనియాడారు. బతుకమ్మ దసరా పండుగల సందర్భంగా గ్రామంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు శుక్రవారం చిక్కుడు స్వామి నూతన వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు లేనిదే ప్రజారోగ్యం లేదని, కొవిడ్ సమయంలో సైతం ప్రాణాలను కూడా లెక్కచేయక విధులు నిర్వర్తించిన తీరు మరువలేనిదన్నారు. పారిశుధ్య కార్మికుల సేవలు లేకపోతే ప్రజల ఆరోగ్యం కుంటుపడుతుందన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ రోజు వారికి నూతన వస్త్రాలు అందించే అవకాశం కలిగినందుకు సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. అనంతరం నూతన వస్త్రాలు అందించిన చిక్కుడు స్వామిని పారిశుధ్య కార్మికులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్ ఉల్లెంగల యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం యాదగిరి గౌడ్, పరిశుద్ధ కార్మికులు, వాటర్ మెన్, బర్రెకంల ప్రభాకర్, లింగాల స్వామి, లింగాల, సాయిలు, లింగాల కనకవ్వ, గ్రామస్థులు బోయిని బాలరాజు, మాష్టి యాదయ్య, ఈడిగే కనకయ్య, మధుసూదన్ రెడ్డి, సి. హెచ్ స్వామి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# సాయిధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

- వేట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన గొప్ప వీరవనిత
- ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి భాలేష్ గౌడ్



దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) భూ పోరాటానికి నాంది పలికిన తొలి వీర వనిత ధైర్యశాలి చిట్యాల ఐలమ్మ అని ఈ సమాజం ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రోజున దుబ్బాక పట్టణంలోచాకలి ఐలమ్మ 130 జయంతి సందర్భంగా వారి విగ్రహానికి బిజెపి జిల్లా నాయకులు కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డితో కలిసి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సుదీర్ఘంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శమని భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత సామాజిక ఆధునిక పరిమాణాలకు ఐలమ్మ స్ఫూర్తి అని స్త్రీ జాతికి ధైర్యశాలిగా ఐలమ్మ పోరాటం ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ను స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం ప్రజాస్వామ్యం కోసం సమాన హక్కుల కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దిశా బోర్డు మెంబర్ సుంకోజ్ ప్రవీణ్ కుమార్ , శ్రీకాంత్ , బీసీ సెల్ నాయకులు పుట్ట వంశి ,బీజేపీ నాయకులు మల్లు గారి రమణ రెడ్డి , కిష్టమ్మగారి రమేష్ రెడ్డి , తొగుట రవీందర్ ,గాజుల భాస్కర్ , పెంటం కిషన్ ,పెద్ది నవీన్,బెల్లె సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.



### చాకలి ఐలమ్మ

# పోరాట స్ఫూర్తికి ప్రతీక



సిద్ధిపేట , సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి) :భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి హాజరై, జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆమె వీరత్వం ప్రపంచానికి తెలంగాణ ఆత్మవిశ్వాసాన్ని పరిచయం చేసింది. ఈ జయంతి సందర్భంగా ఆమెకు మన ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ త్యాగాలు ఎనలేనివి



సిద్ధిపేట , సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి) :మహిళలు, వెనకబడిన వర్గాల వారు సమాన హక్కులు పొందడంలో చాకలి ఐలమ్మ త్యాగాలు ముద్రవేశాయని జిల్లా కలెక్టర్ హైమవతి అన్నారు . వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రం లోని వేములవాడ కమాన్ సిరిసిల్ల రోడ్ లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆమె పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆమె పోరాటం మనలో ప్రతి ఒక్కరిలో ధైర్యం, ఆత్మవిశ్వాసం నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్స్, కౌన్సిలర్లు, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీ, రజక కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



**దోమ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని బొంపల్లి గ్రామ మరియు బొంపల్లి తండాకి చెందిన నలుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.1.70 లక్షల విలువ గల చెక్కులను పరిగి ఎమ్మెల్యే & డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ..పేదల ఆరోగ్య రక్షణలో సీఎం సహాయనిధి ఒక వరమని,అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ఈ పథకం ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,బంగ్లా యాదయ్య గౌడ్,మండల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టిఆర్ఆర్





**దోమ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని బొంపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి మరియు కిష్టాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు అంజయ్య గౌడ్ల నూతన గృహ ప్రవేశ పూజా కార్యక్రమం లో పరిగి ఎమ్మెల్యే & డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి మరియు పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాం రెడ్డి,మండల యువజన అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బంగ్లా యాదయ్య గౌడ్,మండల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సెల్ ఐఐటి నీట్ అకాడమీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు




**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కుంట్లూరు రోడ్డు సుబ్రహ్మణ్యం నగర్ లో గల ఎక్సెల్ ఐఐటి నీట్ అకాడమీలో బతుకమ్మ వేడుకలను డైరెక్టర్ జె.శ్రీనివాసరావు, చైర్మన్ డి.నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. దసరా పండుగకు ముందు రోజు మహాలయ అమావాస్య నాటి నుండి దసరా పండుగ వరకు తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో గౌరీదేవిని భక్తి శ్రద్ధలతో పూజించడం ఆనవాయితీ.ఈ క్రమంలో విద్యార్థినిలు వివిధ రకాల పువ్వులను తీసుకువచ్చి బతుకమ్మ రూపంలో పేర్చి సాంప్రదాయ బద్ధంగా బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జె.శ్రీనివాస రావు, చైర్మన్ డి.నరేష్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగను జరుపుకోవడం అంటే ప్రకృతిని ప్రేమించడమే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పువ్వులను దైవంగా భావించి కొలిచే సాంప్రదాయం ఉందన్నారు.దసరా నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు గౌరీమాతను వివిధ రూపాల్లో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సెల్ ఐఐటి నీట్ అకాడమీ ఇన్చార్జి శ్రీవల్లి, విద్యార్థినిలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హైడ్రా బాధితులకు అండగా నిలుస్తాం

**– బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి) :** 125 – గాజుల రామారం డివిజన్ బాలయ్య నగర్, గాలి పోచమ్మ బస్తీలలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యటించి ఇటీవల హైడ్రా అధికారులు కూల్చివేసిన ఇళ్లను, బాధితులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.సర్వే నెంబర్ 307లో ఏళ్లకు ఏళ్లుగా నివాసం ఉంటున్న రెక్కాడితే గానీ డొక్కాడని పేదవాళ్లు ఉంటున్న నివాసాలను, పండుగ పూట అధికారులు కూల్చివేయడం దారుణమన్నారు. ఈ కూల్చివేతలపై త్వరలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి పూర్తి సమాచారం అందజేసి నిజమైన బాధితులకు అండగా ఉండి వారికి న్యాయం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా బస్తీల వాసులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో... అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడపత్రిక విడుదల చేసిన పాత్లావత్ గట్యా నాయక్





**విగ్రహ ఏర్పాటుకు తన వంతుగా రూ. యాభై వేలు (50,000) ఆర్థికంగా సహాయం చేసిన కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి పాత్లావత్ గట్యా నాయక్**

**పరిగి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయసాధనలో బీఎంపీ పార్టీ ముదుంటుందని పరిగి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి పాత్లావత్ గట్యా నాయక్ అన్నారు. దోమ మండలం కొండాయిపల్లి గ్రామంలో ఈ నెల 28న జరుగు అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్‌ను శుక్రవారం కొండాయిపల్లి గ్రామం లో విగ్రహ పనులను విక్షించి తన వంతుగా యాభై వేలు (50,000) రూపాయలు ఆర్థికంగా సహాయం చేసి గోడ పత్రికను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు అందరికి సమాన హక్కులు, ఓటు హక్కును ఇచ్చిన మహోన్నత వ్యక్తి అందరివాడు బాబా సాహెబ్ అంబేద్కర్ అయన అడుగు జాడల్లో యువత నడువాలని పార్టీలకు అతీతంగా జిల్లా వ్యాపస్తంగా అందరుపెద్ద ఎత్తున వచ్చి విగ్రహావిష్కరణ కార్యక్రమంను విజయవంతం చెయ్యాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి బీఎంపీ చేవెళ్ల పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి పాత్లావత్ గోవింద్ నాయక్, బీఎంపీ పార్టీ దోమ మండల అధ్యక్షులు కేతావత్ రవీందర్ నాయక్, జీబీ తండా అధ్యక్షులు మూడవత్ రవీందర్ నాయక్, కొండాయిపల్లి గ్రామం అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీర వనిత చాకలి ఐలమ్మ 130వ జయంతి





**కుల్కచర్ల మండలం సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత. సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీకబహుజన బిడ్డ చాకలి చిట్యాల ఐలమ్మ 130 వ జయంతి కులకచ్చర్ల మండల రజక సంఘం మండల అధ్యక్షులు అధ్యక్షులు టి రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్టన కోసం స్థలం వద్ద పెద్దల ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోల్సని భీంరెడ్డి రెడ్డి చైర్మన్ కనుక మొగులయ్య ఏ ఎం సి చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ఎంపీడీఓ రామకృష్ణ సార్ మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్ మాజీ ఎంపిటిసి చెలిమిల ఆనందం మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుడాల వెంకటయ్య బిజెపి జిల్లా నాయకులు గదే మహేపాల్ ప్రకాష్ శ్రీశైలం దళిత సంఘం నాయకులు నాగని వెంకట్ రాములు జె.వెంకటయ్య వెంకటయ్య రజక సంఘం నాయకులు గ్రామ అధ్యక్షులు మోత్కూర్ లక్ష్మయ్య ఉపాధ్యక్షులు చాకలి కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి చాకలి వెంకటయ్య కార్యదర్శులు భీమయ్య శ్రీనివాస్ బాల్ రాజు ఆంజనేయులు భీమయ్య మహేష్ రాజు మొదలగు వాళ్ళు పాల్గొనడం జరిగింది.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ముఖ్యతిధిగా ఆహ్వానించిన నియోజకవర్గం ప్రజలు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద గాజులరామారం, షాపూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు బతుకమ్మ ఉత్సవాలకు ముఖ్యతిధిగా ఆహ్వానించారు.. అలాగే వీనస్ ఎంక్లేవ్ కాలనీ వాసులు దసరా ఉత్సవాలకు ముఖ్యతిధిగా పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే కోరడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ గుప్తా, శేఖర్, వల్లపు వేణు, సురేష్, శేఖర్, తాటి చంద్రకాంత్, హర్ష గుప్తా, లక్ష్మణ్, ఆనంద మారుతి, ప్రియాంక, శిల్ప, నియోజకవర్గం ప్రజలు, స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## స్టాటర్స్ అడ్డాను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ పరిధిలోని సూరారం మెయిన్ రోడ్డు నందు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి బాల్ రెడ్డి మేనల్లుడు మహేందర్ రెడ్డి ఏర్పాటు చేసుకున్న స్టార్టర్స్ అడ్డ కేఫ్ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ ప్రజలకు నాణ్యతమైన ఆహారాన్ని ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని, అలాగే కేఫే ను విజయవంతంగా నడిపించి మంచి లాభాలు పొందాలని కోరుకుంటున్నాను అని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, 129 డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసీ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, హరి కిరణ్ పటేల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హాకథాన్-25

**– విద్యార్థి ఆవిష్కరణలకు వేదికైన కే.ఎల్.హెచ్**




**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** నగరంలోని కే.ఎల్.హెచ్ క్యాంపస్‌లోని ఎంట్రప్రెన్యూర్షిప్ అండ్ డెవలప్మెంట్ సెల్ (ఈడీసీ) ఆధ్వర్యంలో ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హాకథాన్ (ఎస్ఐహెచ్)-2025ను కే.ఎల్.హెచ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.కోటేశ్వర రావు మార్గదర్శకత్వంలో విజయవంతంగా నిర్వహించినట్లు ఈడీసీ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 24 గంటల పాటు కొనసాగిన ఈ హాకథాన్ విద్యార్థులలో సృజనాత్మకత, జట్టు భావన, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించడమే కాకుండా, వారి పారిశ్రామిక దృక్పథం, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పదును పెట్టే వేదికగా నిలిచిందన్నారు. ఈ ఇన్నోవేషన్ మరాథాన్‌లో మొత్తం 612 మంది విద్యార్థులు(275 మంది బాలికలు, 337 మంది బాలురు) పాల్గొన్నట్లు చెప్పారు. స్మార్ట్ ఆటోమేషన్, మెడిటెక్, గ్రీన్ టెక్నాలజీ, బ్లాక్‌చెయిన్, స్మార్ట్ ఎడ్యుకేషన్ వంటి రంగాల్లో సృజనాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. బీ.టెక్, బీసీఏ, ఎంసీఏ విద్యార్థులు రోబోటిక్స్, వ్యవసాయం, పర్యాటకం, అంతరిక్ష సాంకేతికత వంటి విభిన్న థీమ్‌లపై వాస్తవ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేశామన్నారు.

## గ్రాండ్ ఫెస్టివ్ కలెక్షన్ ఆవిష్కరించిన రామ్‌రాజ్ కాటన్




**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** పండుగ సీజన్ దగ్గరపడుతున్న తరుణంలో భారతీయ సాంప్రదాయ దుస్తులలో విశ్వస నీయ బ్రాండ్‌గా పేరుపొందిన రామరాజ్ కాటన్ తన కొత్త 'గ్రాండ్ ఫెస్టివ్ కలెక్షన్' ను ఆవిష్కరించిందని రామ్‌రాజ్ కాటన్ చైర్మన్ కె.ఆర్.నాగరాజన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రత్యేక శ్రేణిలో సంప్రదాయాన్ని గౌరవిస్తూ పండుగ వైభవాన్ని ఆస్వాదించాలనుకునే పురుషుల కోసం రూపొందించ బడిందని తెలిపారు. దశాబ్దాలుగా, రామ్‌రాజ్ కాటన్ ఆధునిక అవసరాలకు అనుగుణంగా స్వదేశీ వారసత్వాన్ని గౌరవిస్తోం దని అన్నారు. తమ గ్రాండ్ ఫెస్టివ్ కలెక్షన్ నాణ్యత, సంప్రదాయం పట్ల ఉన్న నిబద్ధతకు ప్రతిబింబం అన్నారు. ఈ కలెక్షన్లు జీవితంలోని గొప్ప సందర్భాల కోసం రూపుదిద్దుకున్నాయని తెలిపారు. అక్కడ సాంప్రదాయ దుస్తులు కేవలం వస్త్రధారణగానే కాకుండా చక్కదనం, వారసత్వం, ఆనందకరమైన వేడుకల ప్రతీకగా మారతాయని పేర్కొన్నారు. గ్రాండ్ ఫెస్టివ్ కలెక్షన్స్ ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రామ్‌రాజ్ కాటన్ ఎక్స్‌క్లూజివ్ షోరూమ్‌లలో, ప్రముఖ టెక్స్‌టైల్ అవుట్‌లెట్‌లలో, అలాగే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు



**ఘట్ కేసర్ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** ఘట్ కేసర్, పోచారం మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికులు సిబ్బంది బతుకమ్మ పండగను భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు, మహిళలు వివిధ రంగుల పూలతో బతుకమ్మలను పెరిచ్చి ఆట పాట లతో బతుకమ్మ ఆడారు,అనంతరం అన్న ప్రసాదాలు అందజేశారు, మున్సిపల్ కమీషనర్, మేనేజర్ కార్యాలయ సూపర్ వెజర్లు, సిబ్బంది పాల్గొన్నారు,

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడీవో కరీం



**పరిగి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** భారీ వర్షాల కారణంగా పరిగి మండలం నారాయణపూర్ గ్రామంలోని వాగును శుక్రవారం ఎంపీడీవో కరీం సందర్శించారు. గ్రామంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వర్షాలు భారీగా కురుస్తున్నందున ఎవరు కూడా బయటకు వెళ్లకూడదని గ్రామ ప్రజలకు ఎంపీడీవో కరీం సూచించారు. అదేవిధంగా వాగు తరపున రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## భారీ వర్షంతో రోడ్లు జలమయం..

**– ఇండ్లులో చేరిన నీళ్లు**

**– కాలనీ వాసులతో కలిసిన మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ**



**పరిగి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలో గురువారం రాత్రి నుండి ఏకధాటిగా వర్షము కురుస్తుంది. భారీ వర్షంతో ప్రధాన రహదారితో సహా పలు కాలనీల్లోని రోడ్లు జలమయం అయ్యాయి. మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డు ఖాన్ కాలనీ, 13 వ వార్డు బిసి కాలనిలో వర్షపు నీరు చేరి రోడ్డు పై వాగుల తలపించాయి. అదేవిధంగా నీళ్ళు ఇండ్లలోకి చేరడంతో కాలనీ వాసులు గురువారం రాత్రి నుండి శుక్రవారం మధ్యాహ్నం వరకు చాలా అవస్థలు పడ్డారు. 14 వార్డులో కాలువలలో నీరు నిండిపోవడంతో నీరు రోడ్ల పైకి ఇండ్లలో చేరుతున్నందున 14 వార్డు మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ కాలనీ వాసులతో కలిసి పరిస్థితిని తెలుసుకుని మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించారు. వర్షాలకు ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి ఎదురు అవుతుందని, దీనిపై నాయకులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా మీర్ తాహేర్ అలీ వర్షాలతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కాలనీ వాసులకు తెలుపుతూ, తాను ఎల్లప్పుడు అందుబాటులో వుంటానని అన్ని విధాలుగా సహకారం అందిస్తామని అన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు



**పరిగి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ పుట్టిన వీర వనిత, తెలంగాణ భూ పోరాటంలో మొలగెతిన ఉద్యమరాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి పరిగి బిఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరవింద్ పంతులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కృష్ణ, జాక్ రవి తోపాటు శ్రీనివాస్, నాగేశ్వర్, శ్రీనివాస్, ఆంజనేయులు, సాయి తేజ, పృథ్వీ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించిన కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు తుర్కయంజాల్ మున్సిపాలిటీ కేంద్రంలోని కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ నివాసంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, తాజా మాజీ కౌన్సిలర్ కొత్త కుర్మ మంగమ్మ, టి.పి.సి.సి రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కుర్మ శివకుమార్ లు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. తన పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు. నేటి యువత ఆమె పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కొనసాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాడుగుల జంగయ్య, బంగారు బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సుల ద్వారా అధిక పరిజ్ఞానం

**– డాక్టర్ చామకూర గోపాల్ రెడ్డి**




**మేడ్చల్, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ సదస్సులతో పరిజ్ఞానం బదిలీ జరిగి, కొత్త విషయాలను నేర్చుకునే అవకాశం ఉంటుందని సిఎంఆర్ టెక్నికల్ కళాశాల చైర్మన్ డాక్టర్ చామకూర గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్, సిఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో "ఇంటలిజెంట్ కంప్యూటింగ్ అండ్ కమ్యూనికేషన్" అనే అంశంపై అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు అంతర్జాతీయంగా రాణించాలంటే ఆ స్థాయిలో పరిజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. అందుకోసం అంతర్జాతీయ స్థాయి సదస్సులు ద్రోహం చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సీఈవో చామకూర అభినవరెడ్డి, కార్యదర్శి వసంతలత, డైరెక్టర్ రాజు రెడ్డి, కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా నవరాత్రుల సందర్భంలోసూర్య దేవాలయం లో ప్రత్యేక కుంకుమ పూజలు

జగిత్యాల టౌన్, సెప్టెంబర్26,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణ చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో 2025 సెప్టెంబర్ 26,



ఆశ్వీయుజ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం చవితి పర్వదినం పురస్కరించుకొని ఆలయంలో కుంకుమ పూజలలో మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించారుఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వద్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు శ్రీనిజ, వాణి, శ్రీ లత, గంగమ్మ, అర్చకులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను కలిసిన ముదిరాజ్ సంఘం సభ్యులు

జగిత్యాల,సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి

జగిత్యాల రూరల్ మండలం హన్మాజీ పెట్ గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయం



లో ఈ నెల 28 ఆదివారం నాడు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు హన్మజీపేట ముదిరాజ్ సంఘం సభ్యులు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడ్డు దామోదర్ సంఘ అధ్యక్షులు బక్కన్న, సభ్యులు నరేష్, రమేష్, సురేష్ పవన్ సంతోష్ పృథ్వి అక్క పెల్లి రమేష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

జగిత్యాల,సెప్టెంబర్ 26,ప్రజాజ్యోతి

తెలంగాణ సాయుధ పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసే ఉద్యమానికి ఊపిరి పోసి తన ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన వీర వనిత చాకలి ఐలమ్మ




జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐలమ్మ చిత్ర పటానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పూలమాల వేసి నివాళులుర్పించారు.ఈ సందర్భంగా నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ ని స్మరించుకోవడం జరిగింది. చాకలి ఐలమ్మ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించారు.సామాజిక న్యాయం కోసం,పేదల హక్కుల కోసం పోరాడిన ఆమె నిజమైన వీరవనిత. ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం.తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చేసిన త్యాగాలు ఈ తరం వారికి ఆదర్శం అని వారి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అన్నారు.

## ఎంపీ నిధులతో బోరు మోటర్ మంజూరు

ముస్తాబాద్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి ):

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం సహాయక శాఖ మంత్రి బండి



సంజయ్ కుమార్ ఎంపీ నిధులతో గూడెం గ్రామంలోని డబుల్ బెడ్ రూం ల వద్ద నీటి ఎద్దడిని గురించి తెలుసుకొని బోర్ మోటారు మంజూరు చేశారు ఇట్టి బోర్వెల్ ను మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యం లో కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు కార్యదర్శి మీసా సంజీవ్, కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి మాజీ సర్పంచ్ సరిత శ్రీనివాస్ రావు బీజేపీ మండల కోశాధికారి జిల్లెల్ల మల్లేశం, మండల ఉపాధ్యక్షులు బెదుర ప్రశాంత్, బూత్ అధ్యక్షులు అజయ్ రాజు నరేష్ ,కుమార్ ,అనిల్ మాజీ ఉప సర్పంచ్ శాడా శ్రీనివాస్,మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య మాజీ ఏఎంసి డైరెక్టర్ అంజన్ రావు కస్తూరీ కార్తీక్ రెడ్డి బీజేపీ నాయకులు కుంట రవి మరియు గ్రామ శాఖ కస్తూరి నరేష్ బొప్ప విష్ణు, లు పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ జగిత్యాల పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం

### జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 26,ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లా కేంద్రంలోని సమీకృత



జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో శుక్రవారం రోజున జిల్లా వెనకబడిన తరగతుల ఆవరణంలోఅభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లాఅదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి,వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు.సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సునీత. సునీత, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సునీతకార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రజాకార్ల నిరంకుశత్వాన్ని ఎదిరించి పోరాడినటువంటి వీర మహిళ చాకలి ఐలమ్మ

### మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 26,ప్రజాజ్యోతి:

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణం లోని స్థానిక మంచినీటి బావి సమీపంలో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎస్సి ఎస్టీ మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు హైదరాబాద్ రాష్ట్రంలో నైజాం సర్కార్ రజాకర్ల నిరంకృషత్వాన్ని ఎదిరించి పోరాడినటువంటి వీర మహిళ చాకలి ఐలమ్మ.ఆనాడు నైజాం ప్రభుత్వంలో రజాకర్ల దాడులు అరాచకాలు ఒకవైపు ఉంటే వారికి అండగా నిలిచే భూస్వామ్య వర్గాలు వారు కూడా సమాజంలోని నిరుపేద వర్గాలు దళితులు బలహీన వర్గాలు అల్ప సంఖ్య వర్గాలు అందరిపై దాడులు చేసే అటువంటివారు. భూస్వాముల చేతిలో ఉండే అటువంటి వేలాది ఎకరాలు సాగు చేసేది నిరుపేద వర్గాలైనా ఆ భూమిపై ఆధిపత్యం భూస్వామ్య వర్గాలకు ఉండడంతోని చేసిన కష్టానికి కూలి కూడా గిట్టుబాటు



అయ్యేది కాదు.అటువంటి పరిస్థితులలో చాకలి ఐలమ్మ నిరుపేద వర్గాల పక్షాన అండగా నిలిచి ఎవరైతే చేస్తారో హక్కులు కల్పింప చేయబడాలి అనే నినాదం తోని భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేపట్టినటువంటి వీర వనిత చాకలి ఐలమ్మ గారు అని చెప్పక తప్పదు.అటువంటి రజకబిడ్డ చాకలి ఐలమ్మ ఈరోజు మన మధ్యలో లేకున్నప్పటికీ పోరాట స్ఫూర్తి తెలంగాణకు ఆనాటి నుండే వచ్చింది.హిందూ సమాజంలో రజకుల పాత్ర గొప్పది ఏ శుభకార్యం అయిన రజక సోదరి సోదరుల పాత్ర ప్రాధాన్యం అయినది.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం అర్పిస్తున్న రజక సోదరుల అభ్యున్నతికి పాటుపడాలని ప్రభుత్వ పథకాల అమలులో రజక సోదరులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక కుల సంఘ సభ్యులు కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం

### లబ్ధిదారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ -26( ప్రజా జ్యోతి ):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు నాలుగు విడతల్లో ఆర్థిక సహాయం లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో పడుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కోనేటి రాజవ్వ, శ్రీరామోజు భాగ్యలక్ష్మి, సిరిసిల్ల మంజుల, గోషిక తార, దోమల లత, రాచర్ల గుండారం గ్రామంలో బోయిని మణెవ్వ, గరిగే శ్రీలత, సిద్దాల అఖిలకు చెందిన ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ దశకు చేరుకోగా, కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు.మీ బ్యాంక్ ఖాతాల్లో ఎన్ని డబ్బులు జమ అయ్యాయి అని" వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత



లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. అర్హులైన వారందరూ త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గుండారం - రాచర్ల తిమ్మాపూర్ దారిలో రహదారి కొంతమేరకు తాత్కాలికంగా దెబ్బతినడంతో సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఎంపీడీఓ సత్తయ్యను కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, హౌసింగ్ పీడీ శంకర్, తహసీల్దార్ సుజాత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం

కొనరావుపేట, సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మురిపాల ప్రాముఖ్యత గురించి పోషకాహారం



గురించి గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించారు పాప పుట్టిన వెంటనే గంటలోపు మురిపాలు పట్టించాలని వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కనుకమ్మ టీచర్ ఎనగంటి దేవేంద్ర ఏఎన్ఎం ఆశావర్కర్ కనకలక్ష్మి గర్భిణి స్త్రీలు బాలింతలు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## హిందు సేన ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు

జగిత్యాల, సెప్టెంబర్26, ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నక్కలపేట గ్రామంలో హిందు



సేన వారి ఆధ్వర్యంలో గురువారం రోజున గ్రామంలోని మహిళలచే బోనాల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు

## దుర్గమాత అలంకారంలో లింగం

జగిత్యాల రూరల్, సెప్టెంబర్26, ప్రజాజ్యోతి



జగిత్యాల రూరల్ గ్రామం పొలాస గ్రామంలో కొలువై వున్న శ్రీ సాయిబాబా ఆలయంలో దసరా నవరాత్రుల ఉత్సవాలు లో భాగంగా ఆలయంలో ఉన్న శివ లింగంకు అమ్మవారి రూపాన్ని అలంకారం చేసి భక్తులకు దర్శనం ఇచ్చారు ఈ రూపాన్ని చూడటానికి చుట్టు ప్రక్కల ప్రజలు వచ్చి అమ్మవారిని దర్శించుకుని వెళ్లుతున్నారు.

## తెలంగాణ మట్టిలోనే పోరాటతత్వముంది

### అందుకు ఐలమ్మ జీవితమే నిదర్శనం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట, సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన తెగువ,పౌరుషం తెలంగాణ ఆత్మగౌరవాన్ని,ధిక్కార స్వభావాన్ని చాటి



చెప్పాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కొనరావుపేట మండల కేంద్రంలో మండల రజక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఐలమ్మ 130 వ జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు..100 సంవత్సరాల క్రితం సబ్బండ వర్గాల కోసం అనేక పోరాటాలు చేసిందని, జమీందారులకు పెత్తందార వ్యవస్థకు వ్యతిరేకంగా వారు చేసిన పోరాటమే నేడు చరిత్ర పుటల్లో వారి పేరు స్థిరస్థాయిగా నిలిచేలా చేసింది అన్నారు. గత ప్రభుత్వం పోరాట యోధులను ఎక్కడ కూడా గుర్తిచలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వారి పోరాటం బావి తరలకు తెలిసేలా కోటి మహిళ విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ఉపాధ్యక్షుల ప్రభాకర్ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా పాక్స్ చైర్మన్ బండ నరసయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుద్దాలలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన చల్మెడ

కోనరావుపేట:సెప్టెంబర్.26(ప్రజా జ్యోతి)

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ముందుగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయుధ పోరాటంలో ఆమె చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆమెను గుర్తు చేసుకుంటూ జయంతి వేడుకలు జరపడం చాలా ఆనందంగా ఉందన్నారు.అలాగే రజక సంఘం అధ్యక్షులు అల్వాల మల్లేశంను,రజక కులస్తులను శాలువతో సన్మానించరు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, గ్రామ నాయకులు కచ్చకాయల మహేష్,సుమన్, ప్రదీప్, అన్వేష్,అభి,మంతెన సంతోష్,గోపు పర్శరాములు, గంగాధర్,రజక సంఘం నాయకులు ఆలువల రవి, రమేష్, నాయకులు ఉప్పుల ఆంజనేయులు కాదాసు నరసయ్య, కాదాసు అంజయ్య,మాసం బాబు, రాకేష్,ఎర్రబెల్లి నాగరాజు, మాసం సురేష్,సుంకరి మల్లేశం,చిలవేరి కిషన్, అలవాల తిరుపతి,రమేష్ రజక సంఘ కుల సంఘం సభ్యులు యూత్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నకిలీ బంగారంతో ప్రజలను మోసం

## అపరిచిత వ్యక్తులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సబ్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ఖమ్మం మూడవ టౌన్ ప్రాంతంలో అపరచిత వ్యక్తి దొరికిన బంగారం బిస్కెట్ తక్కువ ధరకే ఇస్తానంటూ నమ్మిస్తూ మోసం చేస్తూ ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మెహన్ బాబు తెలిపారు. పథకం ప్రకారం ఓ అపరిచిత మహిళ ముందు వెళ్తూ ఆమె చేతిలోని ప్యాకెట్ జారవిడిచి ఆపై ఆమే ప్యాకెట్ తెరిచి బంగారు బిస్కెట్ దొరికిందని చెబుతుండగా మరో వ్యక్తి వచ్చి బంగారు బిస్కెట్ విలువ లక్షల్లో ఉంటుందని నమ్మిస్తారని, ఇదంతా నిజమేనని నమ్మిన ఓ మహిళ తన వద్ద ఉన్న రెండు తులాల బంగారు గొలుసు,రూ.10వేల నగదును అపరిచిత మహిళకు ఇవ్వడమే కాక మిగతా నగదు తెచ్చి ఇస్తానని చెప్పి మోస పోయిందని, ఇందుకు సంబంధించి బాధితురాలు చేసిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఫోటోలోని నిందుతులు ఎక్కడైన కనిపిస్తే ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సెల్ నెంబర్ 8712659115,డయల్ 100కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# గొడవర్తి రామారావు రామారావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శుక్రవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు,ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షులు సోమా నరసింహారావు,సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణయ్య, కోశాధ్యక్షులు తల్లాడ రమేష్ , సెంట్రల్ ఈసీ



సభ్యులు విడాల శ్రీనివాసరావు,దిగుమతి శాఖ అధ్యక్షులు దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు,కార్యదర్శి ముత్యం ఉప్పల్ రావు, మిర్చి శాఖ అధ్యక్షులు మాటేటి నాగేశ్వరరావు,కార్యదర్శి,యడ్లపల్లి సతీష్ కుమార్, ఎగుమతి శాఖ అధ్యక్షులు శ్రీ నల్లమల ఆనంద్,జనరల్ కార్యవర్గ సభ్యులు సిరికొండ వెంకటేశ్వర్లు,బండి సతీష్,మేడబోయిన లింగయ్య,సోమారపు సుధీర్ కుమార్,కురువెల్ల ప్రవీణ్ కుమార్, తదితర సభ్యులు పాల్గొని భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలియజేసినారు.

# 15వ బెటాలియన్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

సత్తుపల్లి సెప్టెంబర్26(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15వ ప్రత్యేక పోలీసు పటాలములో చిట్యాల ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా



పటాలపు కమాండెంట్ యన్.పెదబాబు పాల్గొని శ్రీ చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిధి అయిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ అంటేనే ఒక తెగువ,ఒక పోరాటం,అటువంటి తెలంగాణలో 1949వ సంవత్సరములో జరిగిన ప్రజా ఉద్యమము భారతదేశములోనే ఒక కీలక ఘట్టం,ఆనాటి సాయుధపోరాటం ప్రపంచ దృష్టినే ఆకర్షించిందంటే సామాన్యరాయులైన చాకలి ఐలమ్మ గారి పోరాటం ఆమె చూపించిన తెగువ సాయుధ పోరాటానికి ఎంతగానో స్పూర్తినిచ్చిందని అటువంటి పోరాటయోధురాలైన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపు ఆదేశాల మేరకు జరుపుకోవటం ఎంతగానో సంతోషాన్నిచ్చిందని వివరించారు. అటువంటి మహనీయురాలి ఆశయ సాదనకై మనమందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అదనపు కమాండెంట్ అంజయ్య, సహాయ దళాధిపతులు శ్రీధర్ రాజా,రంగారెడ్డి ఆర్.ఐ లు మరియు ఆర్.ఎస్.ఐ లు పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# దుర్గమ్మకు కుంకుమ పూజలు

టేకులపల్లి,సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి:

మండలంలోని పలు గ్రామాలలో కనకదుర్గమ్మ అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవ మండపంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బస్టాండ్ సెంటర్, బ్రహ్మంగారి వీధి ల మహిళలు సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు.అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

సత్తుపల్లి సెప్టెంబర్26(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని గంగారం గ్రామంలో చాకలి ఐలమ్మ భవనం నందు ఆమె



130వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంగారం గ్రామ అభివృద్ధి ప్రదాత,మాజీ వైస్ ఎంపీపీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి(చిట్టి నాయన) హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన చాకలి ఐలమ్మ చిత్రపటానికి



పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, భూమికోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి,విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని, ఆ పోరాటాలు వలన మనకు స్వేచ్ఛ లభించిందని తెలియజేశారు. భూమి కోసం చేసిన పోరాటంలో ఆమె చరిత్ర తిరుగు లేనిదని, ఈనాడు ఆమె జయంతి వేడుకలు జరుపు కోవటం ఎంతో ఆనందకరం, ఇలాంటి మహానుభా వురాలు వేడుకలు జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు. అదేవిధంగా కొండపల్లి వేక్షశ్రీ చాకలి ఐలమ్మ వేషధారణలో ఉండి,ఐలమ్మ విగ్రహం పక్కనే ఉండటంతో పలువురు చూపర్లను ఆకట్టుకుంది. వచ్చి, పోయేవారు ఆమెను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో కెవిపిఎస్ సామాజిక బతుకమ్మ సంబరాలు

## దళిత మహిళలు బతుకమ్మ సంబరాల్లో స్వేచ్ఛగా పాల్గొనేటట్లు చేయాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం మూడవ పట్టణ కెవిపిఎస్ మహిళ





విభాగం ఆధ్వర్యంలో సామాజిక బతుకమ్మ వేడుకలు జరిగాయి.కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మంలో కెవిపిఎస్ మహిళ విభాగం ఆధ్వర్యంలో సామాజిక బతుకమ్మ సంబరాలు జరిగాయి .ఈ సందర్భంగా మాట్లాడిన ప్రసాద్ తెలంగాణలో సంస్కృతిలో భాగంగా జరిగే బతుకమ్మ పండుగ సమయంలో దళిత బహుజనలకు కొన్నిచోట్ల ప్రవేశం లేదని , ఇది రూపుమాపటం కోసమే సామాజిక బతుకమ్మ పేరుతో కులాలకు మతాలకి అతీతంగా బతుకమ్మ సంబరాలు జరుపూ తున్నామని,బతుకమ్మ సంబరాల సందర్భముగా దళిత వాడల్లో వివక్షతకి గురి చేస్తున్నారని ,మహిళల పట్ల చిన్న చూపు చూస్తున్నారని ఇంకా అనగదొక్కాలని ప్రయత్నిస్తున్నారని , సామాజికంగా,వెనకబాటులో ఉంచుతున్నారని, బతుకమ్మ వేడుకలు మహిళల గౌరవాన్ని పెంచేదిగా, కాపాడేదిగా ఉండాలని, పువ్వుల పండగ, ప్రకృతి పండగ ,సందర్భంగా మహిళలను బతుక నీవు ఎదగనివ్వు, వికసించ నీవు, అని చాటి చెప్పాలని,మహిళలు అన్ని రంగాల్లో ముందుకే వెళ్లాలి అంటే ఇలాంటి పండగ సందర్భాలలో వారిపై వివక్షత ఉండకూడదని, ఎక్కడైనా వివక్షత చూపితే ,ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకోవాలని ,ముందుగా ఉత్సవ కమిటీలకు హెచ్చరిక చేయాలని ,ఈ సందర్భంగా ప్రసాద్ డిమాండ్ చేశారు.వివిధ ఉత్సవాల సందర్భంగా దళిత,బహుజనులపై దాడులు జరుగుతున్నాయని దళితులంతా ఏకమై వివక్షతను రూపుమాపి సమ సమాజాన్ని నిర్మించుకోవడానికి దళితులంతా ఐక్యంగా ఉండాలని,చైతన్యవంతులై రాజ్యాంగ ఇచ్చిన,స్వేచ్ఛ సమానత్వం, రాజ్యాంగ ఫలాలు పొందుకోవాలని, వీటికి ఏమాత్రం విఘాతం జరిగినా కెవిపిస్ ప్రత్యక్ష జోక్యం చేసుకుంటుందని ,ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఉత్సవాల సందర్భంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించే విధముగా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేసినారు, గౌరవ అధ్యక్షులు ఎస్.కె సైదులు మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో గొప్పగా జరుపుకునే బతుకమ్మ కులాలకు ,మతాలకి అతీతంగా జరుపుకోవాలని ఆ విధంగా జరుపుకుంటున్న కమిటీకి అభినందనలు తెలియజేసినారు. బతుకమ్మ కార్యక్రమం నిర్వహించిన మహిళలు తలారి మాలతి, కోడి రేక్కల కుమారి,టీ.లత, కొప్పుల రేణుక, సుంకర సత్యవతి, బెండడి లక్ష్మి, మేడిశెట్టి పద్మావతి, ఆకుల అనసూర్య,ఎం.రామ, దామర్ల ప్రభ, చాందిని.అంకిత ప్రసన్న, బండారు సునీత. తదితరులు ఉన్నారు.

# ప్రజాప్రతినిధుల అసమర్థతతో ఇసుకాసురుల అత్యాశకు జాతీయ రహదారి ధ్వంసం

## సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:




భద్రాచలం నుండి వాజేడు వరకు 120 కిలోమీటర్ల జాతీయ రహదారి ఇసుక కాంట్రాక్టర్ల అత్యాశ, ప్రజాప్రతినిధుల అసమర్థతతో ధ్వంసమైందని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం స్థానిక చందర్రావు భవనంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, రహదారులను వెంటనే పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. గత రెండేళ్లలో గుంటలతో రోడ్ల దుస్థితి కారణంగా అనేక ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం ఆశ్చర్యకరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సొంత నియోజకవర్గంలో రహదారులు అధ్వానంగా ఉన్నా పట్టించుకోవడం లేదని నిలదీశారు. రహదారి పరిరక్షణ బాధ్యత ఇసుక కాంట్రాక్టర్లపై ఉన్నప్పటికీ వారు విస్మరిస్తున్నా రని, ముడుపులతో నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆరోపించారు. ఈ నెల 29న ఉదయం 9 గంటలకు లక్ష్మీనగరం నుండి భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సిపిఎం ఆధ్వర్యంలో మహాపాదయాత్ర నిర్వహిస్తున్నామని, వెయ్యిమంది ఈ మహా పాదయాత్రలో పాల్గొని మధ్యాహ్నం మూడు గంటలకు భద్రాచలం చేరుకుంటారని తెలిపారు. స్పష్టమైన హామీలు ఇచ్చే వరకు నిరసన కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం జరిగిందని, రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజల నుండి మంచి స్పందన వస్తోందని చెప్పారు. సమావేశంలో పార్టీ నేతలు కారం పుల్లయ్య, ఎం.బి. నర్సారెడ్డి, గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు 34శాతం బోనస్

కొత్తగూడెం సింగరేణి, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 26 :



సింగరేణి ఉద్యోగులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 29న లాభాల బోనస్ చెల్లించనున్నట్టు యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర సీ ఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్న నిర్ణయం వల్ల ఒక్కో ఉద్యోగికి సుమారు రూ.1.96లక్షల బోనస్ లబ్ధి చేసుకుందని వారు తెలిపారు. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5,500చొప్పున బోనస్ చెల్లించనుంది. ఈ మేరకు అన్ని ఏరియాల నుండి ఉద్యోగుల వివరాలను సేకరించాలని సంబంధిత అధికారులకు యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది.

# చంద్రబోయిన గాంధీ కుటుంబానికి ఆర్థిక సహాయం

పాలేరు ఆర్సి , సెప్టెంబర్ 26ప్రజా జ్యోతి:

కూసుమంచి మండల పరిధిలోని పాలేరు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు చంద్రబోయిన. గాంధీ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇటీవల అకాల మరణం చెందారు.అట్టి విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ తెలువగా వారి స్వగృహం పాలేరు నందు వెళ్లి అర క్వింటా బియ్యం, నిత్యావసర సరుకులు , ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్నీ ఓదార్చారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.



ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు యడవెల్లి. రామి రెడ్డి, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,పాలేరు నియోజకవర్గ యువజన నాయకులు బెల్లంకొండ. కిరణ్,కూసుమంచి మండల నాయకులు దోమల వెంకన్న, తైదాల. వీరాస్వామి, పులగరి. వీరబాబు, ఉపేందర్ రెడ్డి, షేక్.మీరా,బాలాజీనాయక్,లచ్చయ్య,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో ముస్లిం మైనారిటీలకు కుట్టుమిషన్ల పంపిణీ

## మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం, సెప్టెంబర్ 26,ప్రజాజ్యోతి :

భద్రాచలం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ముస్లిం మైనారిటీ మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలు అమలు



చేస్తోంది. ముఖ్యంగా ముస్లిం మైనారిటీ మహిళలు స్వయం ఉపాధి కోసం టైలరింగ్ రంగంలో ముందుకు రావాలని ప్రోత్సహించేందుకు కుట్టుమిషన్లు అందజేస్తున్నాం. ఈ మిషన్ల ద్వారా మహిళలు తమ కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు చిన్న స్థాయి వ్యాపారాలు ప్రారంభించే అవకాశం కలుగుతుంది" అని పేర్కొన్నారు.కుట్టుమిషన్లను అందుకున్న మహిళలు ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రీన్ భద్రాద్రి పర్యావరణ పరిరక్షణ సేవలు అభినందనీయం

## ఆసిస్టెంట్ ట్రెజరీ అధికారి పి. విష్ణురావు, సబ్ లిట్రెజరీ అధికారిణి టి. సుభద్ర

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి:

పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ భద్రాద్రి చేస్తున్న సేవలు అభినందనీయమని అసిస్టెంట్ ట్రెజరీ అధికారి విష్ణు రావు, సబ్



ట్రెజరీ అధికారిణి టి. సుభద్ర అన్నారు. శుక్రవారం గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటిన అనంతరం వారు మాట్లాడుతూ, లాభాపేక్ష లేకుండా మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తూ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న గ్రీన్ భద్రాద్రి సంస్థ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని పర్యావరణ హిత కార్యక్రమాలు చేపట్టాలని, తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, కో-ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, ట్రస్ట్ చైర్మన్ యేగి సూర్యనారాయణ, పాస్ట్ ప్రెసిడెంట్ కామిశెట్టి కృష్ణార్జునరావు, విశ్రాంత ప్రిన్సిపల్ తిప్పన సిద్ధులు, గంగాధర వీరయ్య, తాతా సుబ్రహ్మణ్య శర్మ, సబ్ ట్రెజరీ సిబ్బంది ఉష, శ్రీకాంత్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భూషణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ కృషి ఫలితమే బోనస్

ఇల్లందు, సెప్టెంబర్ 26, ప్రజాజ్యోతి:

ఏఐటీయూసీ కృషి ఫలితమే బోనస్ అని ఆ సంఘ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ ఈసారి కార్మికులకు లభించిన పిఎల్ఆర్ బోనస్ ఏఐటీయూసీ కృషి ఫలితమని తెలిపారు. బోనస్ సాధనలో ఏఐటీయూసీ పోరాట చరిత్ర ఎంతో ఉందని, 1962లో కార్మిక రాజ్యం రష్యాకు వెళ్లిన కామ్రేడ్ టిబి విఠల్ రావు అక్కడి విధానాలను అధ్యయనం చేసి, 1965లో పార్లమెంట్‌లో బోనస్ చట్టాన్ని అమలు చేయించారని పేర్కొన్నారు. 1962 నుండి 64 వరకు సింగరేణిలో జరిగిన సమ్మెల ద్వారా లాభాల బోనస్ సాధన జరగగా, దాని ఎరియర్స్ కూడా అప్పట్లో కార్మికులకు అందించబడిన ఘనత విఠల్ రావుదేనని తెలిపారు. విఠల్ రావు ఆదేశంతో కార్మిక ఉద్యమాన్ని రగలించి దీపావళి బోనస్ సాధించడంలో కామ్రేడ్ కొమురయ్య కీలక పాత్ర పోషించారని, అందుకే దీపావళి బోనస్‌ను కామ్రేడ్ టిబి విఠల్ రావు అవార్డుగా ముద్దుగా పిలుస్తారని పేర్కొన్నారు. సింగరేణిలో గత ఏడాది రూ.93,750గా ఉన్న దీపావళి బోనస్, ఈసారి భారీ పెరుగుదలతో రూ.1,03,000గా ఖరారైందని తెలిపారు. ఇది 63 ఏళ్లుగా కార్మిక వర్గానికి ఏఐటీయూసీ నాయకత్వం అందిస్తున్న బహుమానమన్నారు. అదే విధంగా 1974 డిసెంబర్ 11న మొదటి వేజ్ బోర్డు నుంచి ఇప్పటి 11వ వేజ్ బోర్డు వరకూ, ఐదు జాతీయ సంఘాలు ఉన్నప్పటికీ ఏఐటీయూసీ ఎల్లప్పుడూ అగ్రభాగాన నిలిచి కార్మిక వర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ వస్తుందని గుర్తుచేశారు. కార్మికులు అందుకుంటున్న కేఎల్ మహేంద్ర అవార్డు (లాభాల్లో వాటా), కామ్రేడ్ టిబి విఠల్ రావు అవార్డు (దీపావళి బోనస్)లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## ఆర్టీఐ కార్యకర్తల రోడ్డు ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

కాగజ్ నగర్ రూరల్: సెప్టెంబర్26 (ప్రజా జ్యోతి)

కొమురం భీం ఆసిఫాబాద్ కాగజ్‌నగర్ పెద్దవాగు సమీపంలో రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో సమాచార హక్కు చట్టం కార్యకర్తలు అష్రాఫ్, అజీమ్ తీవ్రంగా దెబ్బతిన్నారు. ఈ ఘటనలో అజీమ్ దురదృష్టవశాత్తు మృతి చెందగా, అష్రాఫ్‌కు కాలు ఫ్రాక్చర్ అయింది. ఈ ఘటనపై అన్ని కోణాల నుండి సమగ్ర విచారణ జరిపించాలని, ముఖ్యంగా కక్షపూరిత కోణంలో కూడా పరిశీలించాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ పోలీసు యంత్రాంగాన్ని కోరింది. అన్ని వైపుల నుండి విచారణ జరిగినప్పుడే ఈ ప్రమాదానికి సంబంధించిన అసలు నిజం బయటపడుతుంది అని కమిటీ స్పష్టం చేసింది. ఆర్టీఐ కార్యకర్త అష్రాఫ్ ఇప్పటివరకు అనేక ఆర్టీఐ దరఖాస్తుల ద్వారా ప్రజా శ్రేయస్సు, సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తు చేసింది.

ఇలాంటి ప్రజాహిత కార్యకర్తపై ఇలాంటి ఘటన జరగడం అత్యంత బాధాకరం అని జిల్లా కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

## కాగజ్ నగర్ లో రైల్వే అండర్ బ్రిడ్జి కోసం ప్రజల విజ్ఞప్తి

కాగజ్ నగర్ రూరల్: సెప్టెంబర్26 (ప్రజా జ్యోతి)

కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని భట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సిబాబు



కాలనీ మరియు మారుతి నగర్ వాసులు స్థానిక యువకులు సిర్పూర్ శాసనసభ్యులు డా. పల్వాయి హరీష్ బాబుకు ఒక వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు తెలియచేస్తూ ఈ కాలనీలల్లో కనీసం 500కి పైగా ఇళ్లుంటాయని వారు తెలిపారు. రైల్వే అండర్ పాస్ లేకపోవడంతో వారు రోజువారీ జీవితంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా అంబులెన్స్ సేవలు, విద్యార్థుల రాకపోకలు, అంత్యక్రియలు వంటి అత్యవసర సందర్భాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు పేర్కొన్నారు. ఇది మాకు అత్యంత అవసరమైన వసతి. త్వరగా ఈ బ్రిడ్జిని నిర్మిస్తే మా జీవితాల్లో ఎంతో మార్పు వస్తుంది అని యువకులు అన్నారు తెలిపారు ఈ కార్యక్రమంలో మహ్మద్ ముక్రమ్, చెట్టి వెంకటేష్, పుల్లయ్య మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ 130వ జయంతి

**భూ పోరాటం నుండి సాయిధ పోరాటం వరకు పోరాడిన వీర వనిత సాకలి ఐలమ్మ**

**బహుజన ఆత్మగౌరవానికి ప్రతిక నాటి తెలంగాణ ఉద్యమకారుని ఐలమ్మ**

**సాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు**

రాయపోల్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి

రాయపోల్ మండల కేంద్రంలోని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మండల అధ్యక్షులు వడ్లకొండ బిక్షపతి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా చిట్యాల సాకలి ఐలమ్మ 130వ జయంతి నీ ఘనంగా నిర్వహించారు. రాయపోల్ మండల కేంద్రంలోని సాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతిని నిర్వహించారు. సందర్భంగా రజక రిజర్వేషన్ సమితి మండల అధ్యక్షులు వడ్లకొండ బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో సాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా సాకలి ఐలమ్మ నిలిచారు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో సాకలి అయిలమ్మ ప్రదర్శించిన తెగువ పౌరుషం అస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని చాట్ చెప్పారు తెలంగాణ మట్టిలోనే పోరాట తత్వం ఉందని



చెప్పడానికి ఐలమ్మ జీవితమే నిదర్శనంగా నిలిచింది పేద ప్రజల హక్కుల కోసం సాకలి ఐలమ్మ చేసిన ఆత్మగౌర పోరాట స్ఫూర్తితో తెలంగాణ ప్రజల హక్కులను సాధించేవరకు సాకలి ఐలమ్మ చేసిన పోరాటం మరువలేనిది అన్నారు రజకరిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ సెక్రటరీ గౌరీ గారి పరశురాములు జిల్లా యువజన నాయకులు చింతకింది కర్ణాకర్ నాయకులు చింతకింది కృష్ణ మాట్లాడుతూ ఆనాటి నిజం నిరంకుశత్వానికి ఎదురు నిలిచి రజాకర్ల ఆగడాలకు అడ్డు నిలిచి భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పేద ప్రజల పక్షాన పోరాటం చేసి దున్నేవాడిదే భూమి అనే నినాదంతో భూమిలేని నిరుపేదలకు కొన్ని వేల ఎకరాల భూమి పంచి పేదల గుండెల్లో నిలిచిన తెలంగాణ వీరనారి సాకలి చిట్యాల ఐలమ్మ తెలంగాణ మహిళ లోకానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన పోరాట యోధురాలు సాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సాకలి ఐలమ్మ పోరాటం చిరస్మరణీయం నాటి రైతంగ సాయుధ పోరాట వీరవనిత చిట్యాల ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి ఆమె స్ఫూర్తి అని పేర్కొన్నారు ఒక వ్యక్తి జీవితంలో జరిగిన సంఘటనలు ఆమెను ఉద్యమకారునిగా మార్చిందని అన్నారు. సాదాసీదాగా జీవితం గడిపే సాకలి ఐలమ్మ విప్లవబాటలో పయనించింది అని బానిసత్వ పాలనలో మగ్గుతున్న వర్గాలకు ఊపిరి పోసి సాకలి ఐలమ్మ ధైర్యం సాహసం తన సర్వస్వాన్ని త్యాగం చేసి ఉద్యమ బాటలో ఉరకలు వేస్తూ పెతందారుల రజాకారులను ఎదుర్కొని వీరవనితగా నిలిచిందని దశబ్ద కాలం కిందే సాధారణ స్త్రీ ఆమె చిట్యాల ఐలమ్మ అని అన్నారు సెప్టెంబర్ 26 ,1895లో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కృష్ణాపురంలో జన్మించి నా సాకలి



ఐలమ్మ రజక కుటుంబంలో జన్మించిన ఆమెకు బాల్యంలోనే తల్లిదండ్రులు వరంగల్ జిల్లా పాలకుర్తి కి చెందిన చిట్యాల నరసయ్యతో వివాహం జరిపించారు, సాకలి ఐలమ్మ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం సాకలి వృత్తి వీర జీవనాధారం కాగా కులవృత్తితో జీవన కొనసాగిస్తూ భర్తతో కలిసి వ్యవసాయం చేయాలని ఆమె నిర్ణయించుకుందని అన్నారు .అగ్రకులాలు అణగారిన కులాలపై దౌర్జన్యం బానిసత్వం కొనసాగుతున్న తరుణంలో విప్లవ స్ఫూర్తికి బీజాలు నాటాయి స్త్రీల మీద దొరల ఆకృత్యాలు భూస్వామ్య వర్గాల దౌర్జన్యాలు నాటి సమాజంలో అమాయక జనానికి కంటిమీద కొనుక్కు లేకుండా సాధారణ ప్రజలను బలవంతంగా పొలాల్లో పని చేయించుకునే వారు అని అన్నారు .మల్లంపల్లి భూస్వామి పాలకుర్తి లో ఉన్న 40 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం ప్రారంభించింది పట్వారి శేషగిరిరావు ఐలమ్మ తన కుటుంబంతో వచ్చి తన పొలంలో పనిచేయాలని ఒత్తిడి తెచ్చారని దీంతో అగ్రహించిన పట్వారి దేశముఖ రామచంద్ర రెడ్డికి ఫిర్యాదు చేశారు తెలంగాణ ఉద్యమ కారుని వీర వనిత తొలి భూపోరాటానికి నంది పలికిన వీరమాత సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి మహిళా స్ఫూర్తికి ఆదర్శంగారజక కులంలో పుట్టడం గర్వకారంగా ఉంది అన్నారు ఆమె యొక్క ఉద్యమ స్ఫూర్తితో రజకులమంతా ఏకమై ఆమె యొక్క ఆశయ సాధనలను కొనసాగించడంలో మండల రజకులం ముందుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో చింతకింది మంజూరు, పీర్లపల్లి రవి, మహేందర్, చెప్పాల స్వామి, చింత కింది మహేష్,మైసి గారి బుధవ్వ, బాలమని, మల్లవ్వ, రామవ్వ , మల్లేష్, స్వామి, ప్రవీణ్, యాదయ్య, గణేష్,మల్లయ్య, లచ్చయ్య, లక్ష్మి,మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కోల్ ఇండియా కార్మికులకు లక్ష

- కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్
- ప్రీమియం లేకుండా బీమా కవరేజ్
- ఎక్స్-గ్రేషియా రూ. 25 లక్షలకు పెంపు
- కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్26(ప్రజాజ్యోతి):



దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కీలక పరిశ్రమల వృద్ధి వేగం పుంజుకుంది. గత కొన్ని నెలలుగా, బొగ్గు రంగం ఉత్పత్తి, సామర్థ్యంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. అంతేకాకుండా, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే బొగ్గు పరిశ్రమలోని ప్రతి సభ్యుని సంక్షేమం ప్రధాన ప్రాధాన్యతగా ఉండేలా చూసుకోవడానికి అవిశ్రాంతంగా కృషి చేసింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దార్శనిక మార్గదర్శకత్వంలో కీలక మైలురాళ్లను సాధించామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ప్రతి కార్మికుడి సహకారాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వ నిబద్ధతతో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇందుకు అనుగుణంగా, కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లోని కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ (%రూ=%) ఆమోదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ప్రతి కార్మికుడు వారి అంకితభావం, అవిశ్రాంత కృషికి బహుమతిగా రూ. 1,03,000 అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఉద్యోగులకు బీమా కవర్ రూ. 1 కోటి వరకు గణనీయంగా పెంపు. ఇది కుటుంబాలకు బలమైన ఆర్థిక భద్రతను అందిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన పని లేదు.మొదటిసారిగా, శాశ్వత ఉద్యోగులు కాని వారికి బీమా కవర్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఇది సమగ్ర సంక్షేమం వైపు ఒక సమగ్ర అడుగును సూచిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు.కోల్ ఇండియా లిమిటెడ్ , దాని అనుబంధ సంస్థలలో, కార్మికుడి వరకు, సమానత్వం, ఐక్యత, కోల్ పరివార్ ఒక గుర్తింపును సూచిస్తూ యూనిఫాం డ్రెస్ కోడ్ పరిచయం. ఎక్స్-గ్రేషియా పరిహారాన్ని రూ. 15 లక్షల నుండి రూ. 25 లక్షలకు పెంచారు. ఇది కష్ట సమయాల్లో కుటుంబాలను ఆదుకోవాలనే నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పండుగ సీజన్ ప్రారంభంలో వస్తున్న ఈ ప్రకటన, ప్రతి కార్మికుడి గౌరవం, సంక్షేమంతో అభివృద్ధి ముడిపడి ఉందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఇది కేవలం ఆర్థిక బహుమతి మాత్రమే కాదు, దేశానికి ఇంధనంగా నిలిచే బొగ్గు పరివార్‌కు గుర్తింపు, కృతజ్ఞత, సాధికారత సందేశమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వం, విధానాలలో ప్రజలను హృదయంలో ఉంచడానికి మార్గనిర్దేశం చేసింది. పనితీరులో దృఢంగా ఉండటమే కాకుండా కరుణ స్ఫూర్తితో కూడిన రంగాన్ని నిర్మించడానికి మోదీ దిశానిర్దేశం స్ఫూర్తినిస్తుందని కేంద్ర మంత్రి అన్నారు. భారతదేశ బలం దాని కార్మికుల ఐక్యత, దాని దృక్పథంలోని స్పష్టతలో ఉందని బొగ్గు పరివార్ కలిసి నిరూపించింది. మన సోదరభావంలోని ప్రతి సభ్యునికి కొత్త ప్రమాణాలను నిర్దేశించడానికి, బలమైన, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేస్తూనే ఉంటామన్నారుప్రధాని మోదీ చెప్పినట్లుగా, "సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రం ద్వారా మార్గనిర్దేశం చేసిన భారతదేశం ఇప్పుడు ప్రపంచాన్ని నెమ్మదిగా వృద్ధి పట్టు నుండి విముక్తి పొందేలా సహాయపడే స్థితిలో ఉంది." ఈ మాటలు బొగ్గు రంగం పురోగతి, సంక్షేమం రెండింటికీ మూలస్తంభంగా ఉండేలా చూసుకుంటూ, నూతన దృఢ సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు స్ఫూర్తినిస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..

**మొదటిపేజీ తరువాయి..**

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది. త్వరలో దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. జూబ్లీహిల్స్ అభ్యర్థిగా భారత రాష్ట్ర సమితి ప్రకటించిన అనంతరం మాగంటి సునీత మీడియాతో మాట్లాడారు. తనపై విశ్వాసంతో ఉపఎన్నికకు అభ్యర్థిగా పార్టీ అవకాశం కల్పించిందన్నారు. కేసీఆర్, కేటీఆర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. తనకు ప్రజల మద్దతు, ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నానని సునీత పేర్కొన్నారు. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశాలు ఉన్నాయని, ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకొని విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ అన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తోపాటు- పలువురు నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు- అన్ని నివేదికలు చెబుతున్నాయని కేసీఆర్ అన్నారు. క్షేత్ర స్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి తద్వారా ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. త్వరలోనే స్థానిక సంస్థల



ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్ని అప్రమత్తం చేయాలని కేసీఆర్ సూచించినట్లు- తెలుస్తోంది. పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను అటు న్యాయస్థానాల్లో ఇటు క్షేత్ర స్థాయిలోనూ పోరాడి గెలవాలనే ప్రజాస్వామిక స్ఫూర్తిని చిట్యాల ఐలమ్మ తెలంగాణ సమాజానికి అందించింది అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చిట్యా(చాకలి)ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని కేసీఆర్ స్మరించుకున్నారు. నాటి రాచరిక పాలనలో, భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థ మీద ఐలమ్మ చేసిన పోరాటం.. తెలంగాణ మహిళా చైతన్యానికి బహుజన వర్గాల ప్రజాస్వామిక, ఆత్మగౌరవ పోరాట పటిమకు నిదర్శనం అన్నారు. ఎక్కడా రాజీ పడకుండా, సబ్బండ వర్గాల అభ్యున్నతి సంక్షేమమే ప్రధానంగా గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అమలు చేసిన విధానాలను, పథకాలను కొనసాగించడం ద్వారా మాత్రమే చాకలి ఐలమ్మకి మనమందించే ఘన నివాళి అని కేసీఆర్ స్పష్టం చేశారు.

## నూతన డీజీపీగా శివధర్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి..**

నిర్వర్తించారు. 2016లో నయీం ఎన్‌కౌంటర్ ఆపరేషన్ ఆయన హాయంలోనే జరిగినట్టు తెలుస్తోంది. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావోలో కూడా శివధర్ రెడ్డి పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్‌గా, డైరెక్టర్‌గా సేవలందించారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయన తిరిగి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియమితులయ్యారు.



## గాంధీజయంతి రోజే.. దసరా

**మొదటిపేజీ తరువాయి..**

లేదు. ఎందుకంటే.. దసరా పండుగ అక్టోబర్ 2వ తేదీన వచ్చింది. అక్టోబర్ 2 గాంధీ జయంతి. దీంతో ఆ రోజున మద్యం అమ్మకాలు పూర్తిగా నిషేధం. ఇదే విషయాన్ని తెలియజేస్తూ ఇప్పటికే చాలా వైన్స్ షాపుల వద్ద దసరా రోజున వైన్ షాప్స్ బంద్ అంటూ ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. సోషల్ మీడియాలోనూ ఈ అంశంపై రీల్స్ మీద రీల్స్ చేస్తున్నారు నెటిజన్లు. మరోవైపు.. అసలే దసరా.. అక్టోబర్ 2న మందు బంద్ అనడంతో.. మద్యం ప్రియులు వైన్ షాపుల వద్దకు పరుగెత్తుకెళ్తున్నారు. ముందే స్టాక్ తీసుకెళు _న్నారు.

## బీహార్‌లో ఎన్నికల తాయిలం

**మొదటిపేజీ తరువాయి..**

ప్రారంభించడం ద్వారా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. దిల్లీలో ఉన్న మోదీ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు. రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకు వచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి. తర్వాత వివిధ దశల్లో ఆ సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం పశుపోషణ, వ్యవసాయం, -టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.. ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ఈ నవరాత్రి సందర్భంగా బిహార్ మహిళల సంతోషంలో నేనూ భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు స్క్రీన్‌పై లక్షలాదిమంది మహిళలు కనిపిస్తున్నారు. వారి ఆశీర్వాదాలు మాకు గొప్ప బలం అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ మీకోసం పని చేస్తున్నారు. గత ప్రభుత్వం అలా కాదు. లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ... సీఎం పదవిని కోల్పోయినప్పుడు.. తన సతీమణిని ముఖ్యమంత్రిని చేశారు. తన కుటుంబం గురించి మాత్రమే ఆందోళన చెందారు. మేం మాత్రం బిహార్ ప్రజలందరి కోసం పనిచేస్తామని విపక్ష ఆర్జేడీపై నీతీశ్‌కుమార్ విమర్శలు చేశారు.

## రాష్ట్రానికి భారీ వర్షం హెచ్చరిక

**అప్రమత్తం అయిన ప్రభుత్వం అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్**

హైదరాబాద్,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి):

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లతో పాటు- సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.భారీ వర్షాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు మంత్రి గారు శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ జితేందర్‌తో కలిసి కలెక్టర్లు, ఎస్పీలు, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో -టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గడిచిన 24 గంటల్లో భారీ వర్షాలు కురిసిన ప్రధానంగా రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో చేపట్టాల్సిన చర్యలు, వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఇరిగేషన్, రవాణా, విద్యుత్, హైడ్రా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ విభాగాలు సమన్వయంతో పనిచేసి జనజీవనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరాకు ముఖ్యంగా హైదరాబాద్ నగరం నుంచి ప్రజలు



సొంత గ్రామాలకు వెళతారని, వారి రవాణాకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లాలో కురిసిన అతిభారీ వర్షాల వల్ల మూసీ నదిలోకి భారీ వరద వస్తోందని, దీనిని దృష్టిలో పెట్టు-కొని మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైనచోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే శివాజీ బ్రిడ్జి కింద భూలక్ష్మి ఆలయం సమీపంలోని లోతట్టు- ప్రాంతాల్లో నివసిస్తున్న 55 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు- వెల్లడించారు. మూసీ నదిలో నీటి ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు నిరంతరం పర్యవేక్షణలోనే ఉండాలని సూచించారు. ముఖ్యంగా హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలకు భారీ వరద వస్తున్నందున ముందు జాగ్రత్త చర్యగా వస్తున్న వరదను అంచనా వేసి అంతే పరిమాణంలో ఈ రెండు జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. రెండు జలాశయాల నుంచి నీటిని విడుదల చేసే సమయంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైతే షెల్టర్ హోమ్‌లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండాయని, రాబోయే వర్షాల వల్ల చెరువులు, కుంటలకు గండ్లు పడకుండా నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే లో-లెవెల్ కాజ్‌వేలు వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జలాశయాలు, జల వనరుల వద్ద సెల్ఫీలు దిగకుండా యువతను నివారించాలని సూచించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెస్క్యూ ఆపరేషన్ టీ-మ్‌లను, అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967